## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:198 | బుధవారం ఫిబ్రవరి 11, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





2లో..

## తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్ధి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

హైదరాబాద్,ఫిబ్రవరి10 :
తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానున్నది.



## వేములవాడ శివరాత్రి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్,ఫిబ్రవరి10 :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు. కలసి ఆహ్వాన పత్రిక అందచేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు-2026' ఆహ్వానం అందజేసారు. ఈ రెండు ప్రాంతాల్లో శివరాత్రి ఉత్సవాలు విశేషంగా జరుగుతాయి. అందువల్ల వీటికి హాజరు కావాలని మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కోరారు.

## అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

» చోద్యం చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డి
» బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది
» మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు



02

హైదరాబాద్,ఫిబ్రవరి10 :
కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని..సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చోని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది.



## అమరావతికి చట్టబద్ధతపై అమిత్‌షాతో చర్చ

### నిధుల విడుదల కోసం నిర్మలా సీతారమన్‌తో భేటీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 :
కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాబడ్జెబ్జడెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.



2లో..

## తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

- నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...
- సొమ్ములు మావి... గొప్పలు మీవా.?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
- అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి10 :
కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు.




## మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై కేసు నమోదు

సంగారెడ్డి:
కాంగ్రెస్ నేత, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై కేసు నమోదైంది. మంగళవారం ఉదయం సదాశివపేటలోని ఓ హోటల్‌లో వృద్ధులు, పేదలకు ఆయన డబ్బు పంచినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమావళిని ఉల్లంఘించినందుకు జగ్గారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు సదాశివపేట సీఐ వెంకటేశ్ తెలిపారు.



2లో

## మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

» ఎన్నికల సంఘం విచారణ జరపాలి
» రేవంత్ రెండేళ్లుగా ఏమీ చేయకుండా తనపై విమర్శలా
» మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 :
మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.



2లో

## సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

- హరీష్, రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో
- మరోమారు విమర్శలు గుప్పించిన కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి10 :
కేవలం సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం ఏమిటని, హరీష్ రావు, సిఎం రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ బూతుల వర్షం ఆగిపోవడం సంతోషంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు.

## మరో ఇద్దరు చిన్నారుకలు పవన్ అండ

### వారి బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటన



అమరావతి,ఫిబ్రవరి10 :
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మరో ఇద్దరు అనాథ చిన్నారులకు ఆసరగా నిలిచారు.. పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన.. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు. ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారి దుస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన పవన్ కల్యాణ్‌ని కదిలించింది.

02



2లో

## నేటికీ ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడుతున్న బిఆర్ఎస్: పొంగులేటి

ఖమ్మం,ఫిబ్రవరి10 :
భారత రాష్ట్ర సమితి నేతలు ఇంకా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతున్నారన్న అనుమానం వస్తోందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

## తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్టిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

మొదటిపేజీ తరువాయి

మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

## సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూశాక.. పార్టీ గుర్తులు లేకుండా ఎన్నికలు జరిగితే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మంచినీరు, పారిశు ధ్యం లోపిస్తోందని, ఈ అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగలేదని ఆమె వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కేవలం సిద్ధిపేట మున్సిపాలిటీకి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని.. హరీష్ రావు, ముఖ్యమంత్రికి మధ్య ఏముందో అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించకుండా.. ఆస్తులను అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చేయలేదని వెల్లడించారు. రుణమాఫీపై చర్చకు తాము సిద్ధమని.. సచివాలయాలనికి రమ్మంటారా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు రమ్మంటారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు జాగృతి తరఫున వినతి పత్రం అందిస్తామని కవిత తెలిపారు. లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా 12వ తేదీన బంద్‌కు జాగృతి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీ పొద్దు తిరుగుడు పువ్వులా.. ఎవరు అధికారంలో ఉంటే వారి వెంట ఉంటుందని

సెటైర్లు వేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాయల తెలంగాణకు ఒవైసీ బ్రదర్స్ మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి అన్న ఒవైసీ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్ట్ చేశారని కవిత విమర్శించారు.

## మరో ఇద్దరు చిన్నారుకలు పవన్ అండ

మొదటిపేజీ తరువాయి

ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున.. ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అప్పగించారు.

## నేటికీ ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడుతున్న బిఆర్ఎస్: పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం జిల్లా ఎదులాపురం పురపాలక ఎన్నికలపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడిన విషయాలు బయటకు లీక్ కావడంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులతో మాట్లాడిన మాటలు ఎలా విన్నారో పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తామని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దీనితోనే ట్యాపింగ్‌లో వారు ఆరితేరారని గుర్తించవచ్చని అన్నారు.

## మహదేవప్ప మృతి అత్యంత బాధాకరం

మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఘటన తీవ్రంగా కలచివేసిందని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఇది అత్యంత భాధాకరమని.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మహదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ అహంకారపూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపులే కారణంగా తెలుస్తోందన్నారు. స్థానిక మంత్రి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు తట్టుకోలేకే భాజపా అభ్యర్థి బలవన్మరణానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అధికార మత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోంది. అహంకారపూరిత రాజకీయ నాయకుడి వేధింపులకు నిండు ప్రాణం బలైంది.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

మొదటిపేజీ తరువాయి

2018-19 నుంచి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు. పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం÷-ర దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్ధేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు.

ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బ్జడెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బ్జడెట్‌లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే వికసిత్ భారత్ ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

# అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

మొదటిపేజీ తరువాయి

ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు. 28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది. వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్‌సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసిండు, 31న ఈఎన్‌సీ రిటైర్ అయ్యారు. ఈఎన్‌సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు. లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్‌సీ పోస్టు నింపలేదు. వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది. బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు. వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు, హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## వ్యభిచారం, మానవ అక్రమరవాణ కేసు అమెరికాలో పట్టుబడ్డ ఎనిమిది మంది

### - అందులో వరంగల్‌కు చెందిన సుహృత్ రెడ్డి

అమెరికాలో జార్జియా రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తెలుగు వ్యక్తి చాడ సుహృత్ రెడ్డి కూడా ఉండటం గమనార్హం. అట్లాంటా శివారు ప్రాంతాలైన శాండీ స్ప్రింగ్స్, దన్వుడీ పోలీసులు సంయుక్తంగా అండర్ కవర్ ఆపరేషన్ ఆపరేషన్ నిర్వహించిన వీరిని పట్టుకున్నారు. మానవ అక్రమ రవాణా, వ్యభిచార ముఠాలపై మానవ అక్రమ రవాణా లక్ష్యంగా జనవరి 29, 30వ తేదీల్లో ఆపరేషన్ శాండీ స్ప్రింగ్స్ గార్డియన్ పేరుతో అమెరికాలో పోలీసులు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. అట్లాంటాలోని పవర్స్ ఫెర్రీ రోడ్డు సమీపంలోని హోటళ్లలో ఈ సోదాలు నిర్వహించారు. అక్రమంగా లైంగిక కార్యకలాపాలకు పాల్పడటం, వ్యభిచారం కోసం సంప్రదించడం వంటి నేరాలు కింద 8 మందిని పట్టుకున్నారు. వీరిపై సొలిసిటేషన్ ఫర్ ఇల్లిసెట్ సెక్సువల్ యాక్ట్ కింద వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు. కాగా, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగువారు ఇలాంటి నేరాల్లో పట్టుబడటం ఇప్పుడు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అరెస్టయిన చాడ సుహృత్ రెడ్డిది తెలంగాణలోని వరంగల్‌గా తెలుస్తోంది. 2020లో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన అతను ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. 2022లో అమెరికాలోని అరిజోనా స్టేట్ ఆఫ్ యూనివర్సిటీలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీపై ఎంఎస్ పూర్తి చేసినట్లు సమాచారం. వ్యభిచారం కింద అతనిపై కేసు నమోదైంది. ఈ కేసు రుజువైతే ఏడాది పాటు జైలుశిక్షతో పాటు రూ.90 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

## ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య
- ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...
- పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్
- డిజిపి ఆఫీస్ ముట్టడికి బిజెపి శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత

ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్న

ఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

### కాంగ్రెస్ చర్యలపై ఇసికి బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కుతోందని భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని కలిసి, అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి కాంగ్రెస్ నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రచారం ముగిసినా.. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సురివి యాదయ్య గౌడ్, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఒక మంత్రి గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, ట్రెజరీ అధికారులు, నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని వారు మండిపడ్డారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. వన్ టౌన్ మరియు రూరల్ సీఐలు కాంగ్రెస్ నాయకులు పంచుతున్న మద్యం, డబ్బుకు రక్షణ కల్పిస్తూ..ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీల ఓటర్లను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలకు అవకాశం లేకుండా చేస్తున్నారని కమిషన్‌కు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులను వెంటనే బదిలీ చేయాలి. క్షేత్రస్థాయిలో వీడియో ఫుటేజీలను పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. సామాన్య ఓటరు భయం లేకుండా ఓటు వేసేలా తటస్థ వాతావరణాన్ని కల్పించాలని కోరారు.

## స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి లేదు

రాష్ట్రంలో సామాన్యులు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితి లేదు. అక్రమ సంపాదనే ధ్యేయంగా కొంతమంది పోలీసులు అధికార పార్టీకి సహకరిస్తూ బీఆర్ఎస్ నాయకులను వేధిస్తున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో అధికారులు పని చేయాల్సి ఉంటుంది కానీ,పోలీస్ డిపార్ట్‌మెంటే మొత్తం నడిపిస్తుందని ఆరోపించారు. పోలీసు శాఖ వ్యవహారం చూస్తే సిగ్గు అనిపిస్తుందన్నారు. ఎన్నికల రూల్స్ అందరికి ఒకేలా ఉండాలి. కానీ బీఆర్ఎస్ అభ్యర్థులకే రూల్స్ వర్తిస్తున్నాయని తెలిపారు. పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. సీఎం సొంత జిల్లాలోనే అరాచకాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డబ్బు, మద్యం పంపిణీకి పోలీసులే సహకరిస్తున్నారని ఆరోపించాఉ. ఎన్నికలే లేకుండా పోలీసులు అందరినీ విత్ డ్రా చేయిస్తే అయిపోయేదిగా! అని ఎద్దేవా చేశారు. ఎన్నికల అధికారులకు ఫోన్ చేస్తే మాకు సంబంధం లేదన్నట్టు ఉంటున్నారు. అందరూ అభ్యర్థులను సమానంగా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడగొట్టడానికి అందరూ ఏకమయ్యారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇవన్నీ నడవవని ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి.

# కనుమరుగవుతున్న బాల్యం.... యంత్రాలవుతున్న మనుషులు!

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి10( జన సముద్రం న్యూస్):-**
సాంకేతికత పెరిగి లోకం అరచేతిలోకి వచ్చిన మాట వాస్తవమే కానీ, ఆ క్రమంలోనే పాత తరం నాటి మధుర జ్ఞాపకాలు, అనుబంధాలు కనుమరుగవుతున్నాయని ఒక నివేదిక హెచ్చరిస్తోంది. ఒకప్పుడు మట్టి వాసనతో, వీధి ఆటలతో గడిచిన బాల్యం, నేడు కేవలం స్మార్ట్ఫోన్ స్క్రీన్లకే పరిమితమవుతోంది.

- ప్రకృతికి దూరంగా నేటి తరం....

గతంలో వర్షం వస్తే కాగితం పడవలు చేయడం, బురదలో ఆడుకోవడం వంటివి పిల్లలకు పెద్ద సంబరం. కానీ ఇప్పుడు పిల్లలు వర్షాన్ని కిటికీలోంచి చూడటానికే పరిమితమవుతున్నారు. ప్రకృతిని అనుభవించే తీరిక, అవకాశం నేటి తరానికి లేకుండా పోతోంది.

### - కంచంలో ప్రేమమెనులో పిజ్జాలు...

వెలుగులో అప్పట్లో పచ్చడి మెతుకులైనా అమ్మమ్మ చేతి గోరుముద్దలతో పదిమంది కలిసి తినేవాళ్లం.





అందులోనే అసలైన అమృతం ఉండేది. కానీ నేటి కాలంలో ఆన్లైన్ ఆర్డర్లతో కడుపు నిండుతోంది తప్ప మనసు నిండటం లేదని వీడియో ఆవేదన వ్యక్తం చేస్తోంది. వెన్నెల కథలు వింటూ నిద్రపోయిన ఆ అనుభూతి ముందు ఏ ఏసీ కూలింగ్ సరిపోదని విశ్లేషించింది.

### - పెరిగిన సమాచారం తగ్గినఅనుబంధం...

ఒకప్పుడు ఒక ఉత్తరం వస్తే అది ఊరంతా కలిసి చదివేవారు. అందులో ఎమోషన్ ఉండేది నేడు వాట్సాప్ సందేశాలు క్షణాల్లో చేరుతున్నాయి కానీ, అందులో ప్రాణం ఉండటం లేదు. దూరం తగ్గినా మనసుల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి.

### - మనోధైర్యం లోపిస్తోంది....

నాడు గురువులు దండించినా, దెబ్బలు తగిలినా అది పిల్లల్లో క్రమశిక్షణను, ధైర్యాన్ని పెంచేది. కానీ వీడియో గేమ్స్ లో గెలుపోటములకు అలవాటు పడిన నేటి తరం, నిజ జీవితంలో చిన్న కష్టం వచ్చినా తట్టుకోలేక కుప్పకూలిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు ఆస్తులు సంపాదించే క్రమంలో మనం మానవత్వాన్ని, బంధాలను కోల్పోతున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు, సెలవుల్లోనైనా పిల్లలను ఊర్లకు తీసుకెళ్లి మట్టిని తాకనివ్వండి. మనుషులతో కలవనివ్వండి. ఎందుకంటే బాల్యం ఒక్కసారే వస్తుంది, అది మిస్ అయితే మళ్ళీ తిరిగి రాదు.

# మున్సిపల్ ఎన్నికలకు మెదక్ పోలీసుల కట్టుదిట్టమైన భద్రత....

**- ఎన్నికల భద్రత కోసం ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్సులు...**

**- ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు....**

**- 163 బిఎన్ఎస్ఎస్ అమలు గుంపులు నిషేధం....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి10( జన సముద్రం న్యూస్):-**
మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మెదక్ జిల్లా పరిధిలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, తెలిపారు. మంగళవారం మెదక్ టౌన్ కేంద్రంలోని వేస్లీ కాలేజీ ప్రాంగణంలో మున్సిపల్ ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని సూచించారు. ఉదయం ప్రారంభం నుంచే ప్రతి పోలీసు సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు హాజరై, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు





వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.
మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 74 వార్డులు, 148 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మొత్తం 686 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల భద్రతా చర్యలలో భాగంగా 17 రూట్లలో ఎస్ఐ స్థాయి అధికారులతో రూట్ మొబైల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. సీఐల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ టీమ్స్, నలుగురు డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనించిన వెంటనే స్పందించి, పరిస్థితిని అదుపులోకి తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్సులు, వీడియో రికార్డింగ్ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి, పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకురావడం నిషేధమని స్పష్టం చేశారు. పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిస్థాయి నిషేధం ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బుల పంపిణీ, ఓటర్లపై ఒత్తిడి, తప్పుడు ప్రచారాలు నిర్వహించిన వారిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీల పరిధిలో బి న్ స్ స్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, దీని ప్రకారం నలుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద చర్యలు గమనించినట్లయితే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 10, 2026:**
2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల, జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కమిషనర్ అన్వేష్ తో కలిసి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4





మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి, సామాగ్రిని, సిబ్బందిని సురక్షితంగా కేటాయించిన ప్రకారం పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని, ఈసారి ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖతో పాటు అటవీ, ఆబ్కారీ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఫిబ్రవరి 20 వరకు సీసీఐ పత్తి కొనుగోళ్లు : జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పత్తి రైతులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025--26 సీజన్‌కు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా జిల్లాలో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నట్లు తెలిపారు.జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళు ఈ నెల 20-02-2026 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత గల రైతులు తమ పత్తిని సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని కోరారు.సీసీఐ ద్వారా ఇప్పటికే



కొనుగోలు చేసిన పత్తికి సంబంధించి రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ కావడంలో కొంత ఆలస్యం జరిగిన విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ చెల్లింపులు త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.తేదీ 21-02-2026 నుండి జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేయబడతాయని తెలిపారు. కావున మిగిలిన కాలవ్యవధిని రైతులు సద్వినియోగం చేసుకొని తమ పత్తిని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి,





**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 10, 2026:**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల మాత శిశు ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యాధికారులతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణీలు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు పోషక ఆహారం, మందులు అందించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు సమయానుసారంగా అందించవలసిన టీకాలను తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని, అవసరం మేర సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజు అని ఓటు వేయకుండా ఇతర పనులకు వెళ్లొద్దు....

**- తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి....**

**- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదు అయింది....**

**- మున్సిపాలిటీలలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి....**

**- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్.....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి10( జన సముద్రం న్యూస్):-**
సెలవు రోజు అని ఇతర పనులకు వెళ్లకుండా మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్కు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలందరూ పెద్ద ఎత్తున



ఓటింగ్లో పాల్గొని 100% ఓటింగ్ను నమోదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
దేశంలో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన రాజ్యాంగం ఉన్నందున దేశ ప్రధానమంత్రి కైనా సామాన్య వ్యక్తికైనా ఒకే ఒక ఓటు హక్కును కల్పించిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ ,వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి భయం గాని ,పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని ,ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అత్యంత పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 90 శాతం ఓటింగ్ నమోదయిందని, మున్సిపాలిటీలలో 100% ఓటింగ్ నమోదు కావాలని కోరారు.

# భక్తి చాటుకున్న మహేందర్: ఆలయ నిర్మాణం కోసం భారీ విరాళం





**●చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10 పెద్దవీడు షాబాద్ మండలం**
సేవా గుణం: ఆధ్యాత్మిక చింతనతో ఆలయ నిర్మాణానికి చేయూత.
విరాళం: ఆలయ కమిటీ సభ్యులకు నగదు/చందా రూపంలో (51000) అందజేశారు.
ప్రశంసలు: బొప్పి మహేందర్ ఉదారతను కొనియాడిన గ్రామస్తులు
దైవ చింతనతో పాటు సామాజిక బాధ్యతను చాటుకుంటూ మహేందర్ అనే భక్తుడు ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందించారు. స్థానికంగా నిర్మిస్తున్న ఆలయ పనుల కోసం ఆయన నిర్ణయించిన 51000 మొత్తాన్ని చందాగా అందజేశారు.ఆలయ కమిటీ ప్రతినిధులను కలిసి, వారికి ఈ విరాళాన్ని అందజేస్తూ.. భగవంతుని సేవలో భాగస్వామి కావడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఇతరులకు స్ఫూర్తినిస్తాయని, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తాయని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మహేందర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయండి....

**- మెదక్ జిల్లా సీఐటీయు కోశాధికారి కె. నర్సమ్మ....**

**మెదక్ జిల్లా ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి10(జనసముద్రం న్యూస్):-**



ఫిబ్రవరి 12 తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ పిలుపునిచ్చారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వాటి స్థానం లో 4 లేబర్ కోడులను అమల్లోకి తెచ్చిందన్నారు.లేబర్ కోడులను రద్దు చేయాలని,ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని,విత్తన సవరణ చట్టం రద్దుచేయాలని,విద్యుత్ సవరణ బిల్లు ను ఆమోదం చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె జరుగుతుందని అన్నారు.మండలం లోనీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 10, 2026:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహణకు మంచిర్యాల జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ., 3 ఓ.పి.ఓ. ల చొప్పున రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా అధికారుల బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు, పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు, వీడియో, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్, ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి, అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థుల తరపున నియమించబడిన పూర్తి స్థాయి ఏజెంట్ల సమన్వయంతో తప్పుడు ఓట్ల పోలింగ్ ను నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ రోజున వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల వ్యాసార్థం నిబంధన అమలులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉండే అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు లభించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పోలింగ్ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి --

**●మున్సిపల్ ఎన్నికల నిర్వహిణకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు -**

**●జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 10





మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ప్రజలు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల విధుల్లో సుమారు 750 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు ఆయన వెల్లడించారు.

మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రమే కాకుండా, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్స్‌కు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి తన స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తదితర వస్తువులు తీసుకువెళ్లడం పూర్తిగా నిషేధమని, పోలింగ్ బూత్‌లలో సెల్ఫీలు దిగడంపై కఠిన నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల 100, 200 మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండరాదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికలు జరుగుతున్న అన్ని మున్సిపాలిటీల పరిధిలో బి ఎం ఎస్ ఎస్ సెక్షన్ 163 (పాత సెక్షన్ 144) అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొబైల్ రూట్ టీమ్‌లు ఎలాంటి సంఘటన జరిగినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

ఎన్నికలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 9, 2026:



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనెజర్ తిరుపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, ఆర్. సెటి డైరెక్టర్ ఆశిష్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు-2026 కార్యక్రమం ద్వారా ప్రజలకు కె.వై.సి. మోసం, మనీమ్యూల్, ఫస్ట్ స్టెప్ టు సేఫ్ బ్యాంకింగ్ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు కె.వై.సి. ప్రాముఖ్యత, మోసాలు, డిజిటల్ అరెస్ట్ అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని బ్యాంకుల మేనేజర్ల ఆధ్వర్యంలో 118 సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు స్వయం సహాయక సంఘాలు, రైతులు, ఖాతాదారులు, మహిళలు, వృద్ధులు, పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయం: పెద్దవీడు గ్రామ సభలో కీలక నిర్ణయాలు

చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ జనసముద్రం న్యూస్



పెద్దవీడు షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా జనసముద్రం న్యూస్ ఊఫిబ్రవరి 10ఠ

కొత్తగా వచ్చినటువంటి కార్యదర్శికి ఘన స్వాగతం

పెద్దవీడు గ్రామానికి కొత్తగా వచ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శి ( సింధు గౌరీ ) కి సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు సాదరంగా స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తానని చెప్పారు. పెద్దవీడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ అత్యంత ఉత్సాహంగా జరిగింది. గ్రామంలోని మౌలిక వసతుల కల్పన, ప్రధానంగా పారిశుద్ధ్యం మరియు తాగునీటి సమస్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

**మోరీలు (మురుగు కాలువల) గురించి:**

గ్రామంలోని మురుగు కాలువలు (మోరీలు) పూడిక పేరుకుపోయి ఉన్నాయని, దీనివల్ల దోమల బెడద పెరుగుతోందని గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సర్పంచ్, తక్షణమే మోరీలను శుభ్రం చేయిస్తామని, అవసరమైన చోట కొత్త కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలియజేశారు.

**నల్లాల (టాబ్స్) మరమ్మతులు:**

ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యమని, అందులో భాగంగా పాడైపోయిన నల్లాల ట్యాబ్ లను వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. నీటి వృధాను అరికట్టాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారితో పాటు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప్పసర్పంచ్, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనారు.

# గ్రామ అభివృద్ధి ప్రత్యేక ధ్యేయం....

**- సర్పంచ్ దేవన్న గారి శేఖర్....**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి10 ( జన సముద్రం న్యూస్):-



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దేవన్న గారి శేఖర్ తోపాటు గ్రామ వార్డు మెంబర్లు కొల్చారం గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా ముందుకు వెళ్దామని ఒక ప్రకటనలో తెలిపారు కొల్చారంలోని వీరభద్ర కాలనీ మరియు సాకలి మంగలి వాడల్లో నూతనంగా బోరు బోరు మోటార్లను కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు కొల్చారం గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఉప సర్పంచ్ రాణి గోపి వార్డు మెంబర్స్ కృష్ణ అంజనిపుత్ర వనమాల శ్రీధర్ డాక్టర్ బాలరాజు మరియు దేవన్న గారి ప్రశాంత్ సంతోష్ సిద్దు రాజం గారి సురేష్ అలీ ఆకుల సిద్ధ రాములు స్వామి తదితర కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాల్య వివాహరహిత భారత దేశమే లక్ష్యం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమూద్ అబ్దుల్ రఫీ.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 10



మహబూబాబాద్ జిల్లా లో

బాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యంగా బాల్య వివాహ రహిత భారతదేశం క్యాంపెయిన్ ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ?బాల్య వివాహాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'షేర్'స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక చైతన్య రథాన్ని (అవేర్‌నెస్ వ్యాన్) జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మంగళవారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు.?ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాన్ని ప్రోత్సహించిన వారికి కఠిన శిక్షలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఇప్పటికి నివారించలేకపోతున్నామన్నారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, వారి విద్యావకాశాలు కోల్పోతారని, దీనిపై తల్లిదండ్రుల్లో మార్పు రావాలన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి మాట్లాడుతూ.. షేర్ స్వచ్ఛంద సంస్థ తలపెట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న 'షేర్' సంస్థ ప్రతినిధులు వసుంధర మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనే ధ్యేయంగా జిల్లావ్యాప్తంగా ఈ ప్రచార రథం జిల్లాలోని మారుమూల గ్రామాలు, తండాలలో పర్యటించి, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను, చట్టపరమైన శిక్షలను ప్రజలకు వివరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఏ కృష్ణ తేజ్ ప్రభుత్వ న్యాయవాదులు టి. నగేష్ కుమార్, సునీత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి వెంకటయ్య, న్యాయవాదులు వై చెన్న మల్లారెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ, మరియు న్యాయశాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ శ్రీలత, హిమబిందు,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 10, 2026:




2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలకు పోలింగ్ రోజున ఆయా సంస్థలలో పని చేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా వేతనంతో కూడిన సెలవు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, కౌంటింగ్ రోజున వినియోగించే ప్రభుత్వ భవనాల విద్యా సంస్థలకు పోలింగ్ నిర్వహణ కోసం స్థానిక సెలవులు ఉపయోగించబడతాయని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థిపై తోటి విద్యార్థి దాడి,

**ముక్కు మీద కొట్టడం వల్ల ముక్కు విరగడం జరిగింది తీవ్రంగా గాయపడ్డ వెంకటేష్,**

సముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10





రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన శ్రీ గాదా వెంకట్ పదవ తరగతి చదువుతుండగా అదే స్కూల్లో సకినాల శివ అనే తోటి విద్యార్థి వెంకట్ పై అకారణంగా దాడి చేసి గాయపరచగా గాయపడిన వ్యక్తి తల్లిదండ్రులు స్కూలుకు వచ్చేదాకా హాస్పిటల్కు తీసుకెళ్లని స్కూల్ యాజమాన్యం అతని తల్లిదండ్రులు వెంటనే హాస్పిటల్కు తరలించి ట్రీట్మెంట్ జరిపించారు ఇంత జరుగుతున్నా స్కూల్ ఉపాధ్యాయులు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు దీనిపై స్కూల్ ఉపాధ్యాయులపై మరియు దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసులు పెట్టాలని అలాగే విద్యార్థికి హాస్పిటల్లో జరుగుతున్న ట్రీట్మెంట్ ఖర్చులు గాని అతని పూర్తి ట్రీట్మెంట్ ఉపాధ్యాయులు మరియు దాడి చేసిన వ్యక్తి కట్టించాలని బాధితుని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 10, 2026:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియలో మున్సిపల్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల ఉద్యోగులు పోలింగ్ రోజున ప్రత్యేక సాధారణ సెలవు సద్వినియోగం చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఎన్నికల సజావుగా జరుగుటకు ప్రజలు సహకరించాలి**
**ఉదయం 7.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఎన్నికలు**
**ఏదేని గుర్తింపు కార్డుతో పోలింగ్ బూతుకు రావాలి**
**ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





సూర్యాపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభం అయి సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందని తెలిపారు

ఈ నెల 11వ, తేది (బుధవారం) రోజున ఎన్నికల జరుగనున్న సందర్బంగా పోలింగ్ బూతుల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకు నేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే సమయంలో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ పోర్టుతో జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తొడ్పాటును అందించాలన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 141 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 446 పోలింగ్ అధికారులు, 446 ఏపీఓ, 1340 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 51 మంది జోనల్ అధికారులు, 46 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 15 ఎఫ్ ఎస్ టీ, 7 వీవీటి, ఏటి 7బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏఇఓ లు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 55 మంది మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 46 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్దంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు జనరల్ అబ్జర్వర్ పాండదాస్ తో కలిసి ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు. వీరి వెంట ఆర్డిఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దయన్న పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రానైట్ మార్కర్స్ యూనియన్ నాయకులు ..




ఆత్మీయ పెద్దలు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జ్ మాకు ఆత్మీయ వ్యక్తి మంచి వ్యక్తి మా యూనియన్ పరంగా ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అన్న దృష్టికి తీసుకెళ్తే పనిచేసే గొప్ప మనసున్న వ్యక్తి తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపు నుంచి ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో పలు అనాధ ఆశ్రమంలో బియ్యం దుప్పట్లో పండ్లు బిర్యానీ ప్యాకెట్లు పంచటం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సలహాదారులు నరేంద్ర మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ పాషా మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం మరో వైస్ ప్రెసిడెంట్ గిరి సెక్రటరీ జానీ ట్రెజరర్ సైదులు రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ నరసింహారావు హనుమంతు ఈసీ మెంబర్స్ దిలీప్ వడ్లకొండ శీను శ్రీకాంత్ ఫయాజ్ వెంకటేష్ అలిమ్ అంజి గ్రూప్ మిగతా సభ్యులు నవీన్ అన్వర్ పాషా రమేష్ మూర్తి పాల్గొనడం జరిగినది

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

**బాలికల విద్యను ప్రోత్సహిద్దాం**
**ప్రచార సదస్సులో మాట్లాడుతున్న సర్పంచులు**
**ఇటికాల శ్రీనివాస్, అనుములపూరి నాగయ్య, సంకరమర్ది నిరంజన్ రెడ్డి,**



బాల్య వివాహాలను నిర్మూలించి బాలికల విద్యను ప్రోత్సహించాలని గ్రామ సర్పంచులు ఇటికాల శ్రీనివాస్ అనుములపూరి నాగయ్య, సంకరమర్ది నిరంజన్ రెడ్డి, అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెన్ పహాడ్,మాచారం, అనంతారం, అనాజిపురం, దోస పహాడ్, నాగుల పహాడ్, అన్నారం, అన్నారం బ్రిడ్జి, పొట్లపహాడ్, సింగారెడ్డి పాలెం గ్రామాలలో జస్టిస్ చిల్డ్రన్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో బాల్యవివాహాలు నిర్మూలనపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మించడంలో భాగస్వాములు అవుతావని, మా గ్రామాలలో బాల్య వివాలు జరగకుండా చూస్తామని చూస్తామని వారనన్నారు ఈ సందర్భంగా ఎయిడ్ ఎన్జీవో మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న మాట్లాడుతూ 2006 బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు లోపు ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే చట్ట ప్రకారం నేరం పెళ్లిళ్లు ప్రోత్సహించిన వారికి, పాల్గొన్న వారికి లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విద్యాధర్, జానీ, సందీప్, భవాని, శ్రవణ్, నాగేశ్వరరావు, మాజీ ఆర్మీ సైనికుడు ఏపూరి నగేష్, ఎయిడ్ సి ఎస్ ఎం అలేందర్, గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భూ బాధితులకు పరిహారం చెక్కు అందజేత, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 10, 2026: మంచిర్యాల



జిల్లాలోని క్యాతనపల్లి మీదుగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం అందించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తో చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ క్యాతనపల్లి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన 19 మందికి చెందిన 1 కోటి 32 లక్షలు 70 వేల 382 రూపాయల చెక్కును వెంకటస్వామి, రజిత లకు అందించడం జరిగిందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, ఒంగోలులో

### ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం.

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 10 బ్యూరో చీఫ్



ఎన్సీపీ పార్టీ,, ఎన్డీఏ మహాకూటమి పార్టీ కార్యాలయం బుధవారం తేదీ: 11 ఫిబ్రవరి 2026 ఉదయం 11:00 గంటలకు ఒంగోలు పట్టణంలో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం జరుగుతోందని ఎన్సిపి పార్టీతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మద్దిశెట్టి. సామేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.
ఎన్డీఏ కూటమి పార్టీ లనాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మద్దిశెట్టి.సామేలు తెలిపారు.

# “ జీతం మూరెడు భారం భారం బారెడు...?

**హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుల 'వెట్టిచాకిరీ..!!**
**విధి నిర్వహణ సెక్యూరిటీ.. పనులేమో శానిటైజేషన్..!**
**రక్షణ ఇచ్చే చేతులతో శానిటైజేషన్ పనులా....?**




రోగులకు భద్రత కల్పించాల్సిన సెక్యూరిటీ గార్డుల జీవితాలు నేడూ అభద్రతలో కూరుకుపోయాయి. హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న 12 మంది సెక్యూరిటీ సిబ్బంది పరిస్థితి ప్రస్తుతం వర్ణనాతీతంగా మారింది. 'కాయకల్ప' కార్యక్రమం పేరుతో అధికారులు వీరిని నిలువునా వేధిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**విధి నిర్వహణ సెక్యూరిటీ.. పనులేమో శానిటైజేషన్..!**

నిజానికి ఈ సిబ్బంది విధి నిర్వహణ సమయం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే. కానీ గత మూడు రోజులుగా వీరిని ఇంటికి వెళ్లనివ్వకుండా అదనపు గంటలు పనిచేయించుకుంటున్నారని సమాచారం. కేవలం సమయం పెంచడమే కాకుండా, తమ సంబంధం లేని పనులను కూడా వీరిపై రుద్దుతున్నారు.
పారిశుద్ధ్య కార్మికులు చేయాల్సిన శుభ్రత పనులను సెక్యూరిటీ గార్డులతో చేయిస్తున్నారు. స్ట్రెచర్లను మోయడం, రోగులను షిఫ్ట్ చేయడం వంటి పనులతో వారు తీవ్ర శారీరక అలసటకు గురవుతున్నారు.

**తక్కువ జీతం.. ఎక్కువ భారం..!**

ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ రోజుల్లో, పీఎఫ్ కటింగ్‌లు పోగా వస్తున్న రూ. 11,000 అరకొర జీతంతో కుటుంబాన్ని పోషించడమే భారంగా మారింది. “మాకూ ప్రాణం ఉంది.. డ్యూటీ ముగిసినా ఇంటికి వెళ్లనివ్వకుండా, మా పని కాని పనులను బలవంతంగా చేయిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి?” అని ఆ కార్మికులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఎదురుతిరిగితే ఉద్యోగం పోతుందనే భయం వారిని మౌనంగా రోదించేలా చేస్తోంది.

**అధికారులు స్పందించేనా...?**

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, సెక్యూరిటీ సిబ్బందిని వెట్టిచాకిరీ చేయిస్తున్న తీరుపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రికి మంచి గుర్తింపు తెచ్చే 'కాయకల్ప' కార్యక్రమం, సెక్యూరిటీ గార్డ్స్ పాలిట శాపంగా మారడం గమనార్హం.

## హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో పిల్లి శోభ నాగేశ్వరరావు కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని ప్రార్థన

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి





హుజూర్నగర్ రెండో వార్డ్ లోని పెల్లి శోభ నాగేశ్వరరావు రెండో వార్డ్ లోని వార్డు సమస్యలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత తనదన్నారు బిజెపి పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు పెన్షన్లు మంజూరు చేయటం డ్రైనేజీ సిసి రోడ్లు సమస్యలను పరిష్కరించాలని అని అన్నారు ఈ సందర్భంగా రెండో వార్డు ప్రజలు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జక్కుల వినోద్ పందిళ్ళపల్లి మురళీకృష్ణ గొల్ల గోపు నాగరాజు బొల్లు వీర కుమారి గడ్డం ఉమా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అసాంఘిక కార్యక్రమాలకు


**ప్రధాన కేంద్రం సూర్యాపేటలోని పాత మిర్చి యార్డు స్థలం**



సూర్యాపేట జిల్లా హెడ్ క్వార్టర్ లోని పాత మిర్చి యార్డు స్థలం గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో సూర్యాపేట నియోజకవర్గ కేంద్రం చుట్టుపక్కల గ్రామాల నుండి, జిల్లా కేంద్రం నుండి ఎక్కడెక్కడినుండో రకరకాల వారు ఇక్కడికి వస్తారని మలమూత్రాల విసర్జనకు ఈ స్థలం కేంద్రంగా మారిందని పశువులకు,పందులకు, కుక్కలకు, ఇదే స్థలం దొరికిందని పగలంతా సెటిల్మెంట్లకు,టైం పాస్ సిటింగ్లకు,మద్యం సిట్టింగులకు వాడబడుతున్న ఈ స్థలం రాత్రివేళ అసాంఘిక కార్యక్రమాలు సైతం జరుగుతున్నాయని అక్కడి వాతావరణ పరిస్థితులు గమనిస్తే తెలుస్తుందని విశేషం ఏమిటంటే ఇదే స్థలానికి అనుకొని సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూడా ఉంటుందని అయినా ఇంత దౌర్భాగ్యంగా ఈ స్థలం ఇలా తెలిసి తెలిసి ఎటువంటి చర్యలు తీసుకోకుండా కంపు కంపుగా అష్ట దరిద్రంగా వదిలేయడం విచారకరం సోచనీయమని సంబంధిత అధికారులు వెంటనే పట్టించుకోని ఈ స్థలాన్ని వెంటనే శుభ్రపరచి ఇందులోకి ఎవరు వెళ్లకుండా తగిన రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# అందుకే ఆ పని చేయలేకపోతున్నా!

ఎంత ఎత్తుకు ఎగురుతామనేది కాదు.. ఎంత దూరం వెళుతున్నాం.. ఎంత కాలం ముందుకు సాగుతున్నామనేదే ముఖ్యమని అంటోంది బాలీవుడ్ కథానాయిక అలియా భట్. వైవిధ్యమైన పాత్రలతో అలరించే ఈమె సందడి తెరపై



కనిపించక ఏడాది కావొస్తుంది. ఇప్పుడా లోటును భర్తీ చేయడానికి ఈ సంవత్సరం వరుస సినిమాలతో మురిపించడానికి సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం 'ఆల్ఫా' చిత్రీకరణలో ఉన్న అలియా.. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన వ్యక్తిగత జీవితం, కెరీర్ గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది.

"ఈ వృత్తిలో ప్రతి ఒక్కరికీ సామాజిక మాధ్యమాల వల్ల ఒత్తిడి ఉంటుందనేది తెలిసిందే. నాకూ ఒక్కోసారి నిద్రలేవగానే ఈ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనిపిస్తుంది. కేవలం నటనపై దృష్టి పెట్టి ఒక నటిగా మాత్రమే ఉండాలని అనుకుంటా. నిరంతరం ఏదో ఒక చర్చలో పాల్గొనడం నాకు నచ్చదు. కానీ కెరీర్ ప్రారంభం నుంచి నన్ను ప్రోత్సహించిన ఎంతో మంది అభిమానులతో నాకున్న సంబంధాలు తెగిపోతాయి. అందుకే ఆ పని చేయలేకపోతున్నా. ప్రజల దృష్టిలో ఉండటమనేది నా వృత్తిలో భాగమైపోయింది. కానీ తల్లి అయిన తర్వాత నేను పంచుకోవడానికి సిద్ధంగా ఉన్న విషయాల పట్ల కొన్ని పరిమితులు విధించుకున్నా. ఎందుకంటే ఇప్పుడు నా వ్యక్తిగత జీవితం చాలా పర్సనల్ అయిపోయింది".

### అవి తప్పుదోవ పట్టిస్తాయి

"నా వివాహ జీవితం గురించి ఎన్నో విధాలుగా మాట్లాడుకుంటారు ప్రేక్షకులు. మా పెళ్లికి సంబంధించిన మీమ్స్, విమర్శల్ని చూసి నేను, నా భర్త రణ్‌బీర్ నవ్వుకుంటాం. కానీ చాలా సార్లు వాటిని చూడము. అవన్నీ మా దాకా చేరవు. ఎందుకంటే అవి నిజం కాదు. సోషల్ మీడియా ద్వారా మా జీవితంలోని కొన్ని క్షణాల్ని మాత్రమే చూస్తారు. వాటిని సందర్భం లేకుండా చూసినప్పుడు అవి తప్పుదోవ పట్టించే అవకాశం ఉంటుంది. మా జీవితంలోకి చింత అనే మాటే రాదు. మీరు యాభై మంది ఉన్న గదిలో ఉంటే.. కేవలం నలుగురు మాత్రమే మిమ్మల్ని పట్టించుకుంటారు. మీ గురించి మాట్లాడుకుంటారు. కానీ వాళ్లు అనే మాటలు మీరు వినలేరు. దాని వల్ల మీ కుటుంబ సంబంధాలు ఏమైనా దెబ్బతింటున్నాయా? కలల్ని నిజం చేసుకోలేకపోతున్నారా? రోజూ కృతజ్ఞతా భావంతో నిద్రపోలేకపోతున్నారా? ఈ ప్రశ్నలకు నూటికి నూరు శాతం కాదనే సమాధానమే చెప్తా".

### నిర్మాణం ఎన్నో నేర్పింది

"'డార్లింగ్స్' సినిమాతో నిర్మాతగా తొలి అడుగు వేసిన నాకు.. చిత్ర నిర్మాణం ఎన్నో విషయాలను నేర్పింది. నా పాత్రను మాత్రమే కాకుండా స్క్రిప్ట్‌ను మొత్తం చూడటం, ప్రతి పాత్ర నుంచి సినిమాను ఊహించడం.. ఇలా సినిమాను చూసే విధానమే మారిపోయింది. ఒకరోజు షూటింగ్‌ను పూర్తి చేయడం ఎంత కష్టమో అర్థమయ్యింది. నిర్మాతల పట్ల గౌరవం పెరిగింది. సెట్‌లో నటీనటులు సౌకర్యవంతంగా ఉండటానికి నిర్మాతలు తెరవెనుక ఎలా కష్టపడుతున్నారో అనుభవపూర్వకంగా తెలుసుకున్నా".

### ఆయనే ఉదాహరణ



"కెరీర్‌లో మీరు ఒకటి, రెండు సార్లు విజయం సాధిస్తేనే సరిపోదు. నిరంతరం స్థిరంగా ఉంటూ విజయం సాధించాలి. అగ్రహీరో అమితాబ్ బచ్చన్‌నే ఉదాహరణగా తీసుకుందాం. ఆయన రాత్రికి రాత్రే స్టార్ కాలేదు. సంవత్సరాలుగా నిలకడగా ఉండటం వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నారు. నా భవిష్యత్తు గురించి ఒక్క విషయం కచ్చితంగా చెప్పగలను. నేను తప్పకుండా సినిమా సెట్‌లో ఉండాలి. ఎందుకంటే నేను నటించకుండా ఉండలేను. నటనతో పాటు నా సొంత నిర్మాణ సంస్థ కూడా నా భవిష్యత్తే. అన్ని విషయాలపై పట్టు సాధించి.. పదేళ్ల తర్వాత నేను అందరూ ఇష్టపడే సినిమాలు తీస్తానని ఆశిస్తున్నా".



# షేర్ ఆయా...!

ఈ వేసవిలోనే విడుదలయ్యేందుకు సిద్ధమవుతున్న చిత్రాల్లో 'ది ప్యారడైజ్' ఒకటి. ప్రస్తుతం పరిచయ గీతం చిత్రీకరణ జరుగుతోంది. ఆయా షేర్... అంటూ సాగే ఈ పాటని నానితోపాటు, వందలామంది డ్యాన్సర్ల నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు. నాని కథానాయకుడిగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ఎస్.ఎల్.వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. విజయవంతమైన 'దసరా' తర్వాత అదే కలయికలో రూపొందుతున్న చిత్రమిది. మోహన్‌బాబు ముఖ్యభూమిక పోషిస్తున్నారు. హైదరాబాద్‌లో తీర్చిదిద్దిన ప్రత్యేకమైన సెట్‌లో ప్రస్తుతం పాటని తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ స్వరపరిచిన ఈ పాటని, సుధన్ నృత్య దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రంలో నాని కనిపించే విధానం ఎంతో ప్రత్యేకంగా ఉంటుందని, పరిచయ గీతం సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్రవర్గాలు తెలిపాయి. రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సీహెచ్ సాయి, కూర్పు: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా.

# చిత్రీకరణ మొదలు కాకుండానే తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు!



ప్రభాస్ చిత్రం 'స్పిరిట్' సినిమాకి సంబంధించి తనపై నెట్టింట వస్తున్న వార్తలపై నటుడు ప్రకాశ్‌రాజ్ స్పందించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో ఏర్పడ్డ సృజనాత్మక విభేదాల వల్ల ఆయన ఈ చిత్రం నుంచి తప్పుకున్నట్లు గత రెండు రోజులుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రకాశ్‌రాజ్ సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా స్పష్టత ఇచ్చారు. "'స్పిరిట్' చిత్రంపై విషపూరితంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న వాళ్లందరికీ ఒక్కటే చెబుతున్నా. ఈ సినిమాలో నా పాత్రకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణను మేమింకా ప్రారంభించలేదు. కానీ, వాట్సప్ ఫ్యాక్టరీలో ఊహాజనిత కథల్ని అల్లేస్తున్నారు. జీవితంలో బాధ్యతగా మాట్లాడండి" అంటూ తప్పుడు వార్తలు సృష్టిస్తున్న వారికి నవ్వుతూనే చురకలు అంటించారు. ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం పవర్‌ఫుల్ పోలీసు యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రకాశ్‌రాజ్‌తో పాటు వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ప్రేమ శాపమా..?

బాలీవుడ్ కథానాయకుడు షాహిద్ కపూర్, త్రిప్తి దిమ్రీ జంటగా తెరకెక్కిన చిత్రం 'ఓ'రోమియో'. విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 13న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే యాక్షన్ అవతారంలో షాహిద్‌ని పరిచయం చేసిన చిత్రబృందం.. సోమవారం ఈ సినిమాలో త్రిప్తి ఫస్ట్ లుక్‌ని పంచుకుంది. 'ప్రేమ అనేది.. అఫ్షాన్‌ని పట్టుకున్న ఓ శాపం' అనే వ్యాఖ్యతో పోస్టర్‌ని ఇన్‌స్టా వేదికగా ఆవిష్కరించింది. థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో త్రిప్తి అఫ్షాన్ అనే పాత్రలో ప్రేక్షకుల్ని అలరించనుంది. విక్రాంత్ మాస్సే, తమన్నా, దిశా పటానీ, నానా పటేకర్, అవినాశ్ తివారీ తదితరులు ఈ సినిమాలో కీలకపాత్రలు పోషిస్తున్నారు.





# 'వారణాసి'లో ప్రియాంక.. నిక్ జోనస్ రియాక్షనిదే..

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా నటిస్తోన్న చిత్రం 'వారణాసి' ఇందులో ప్రియాంక చోప్రా.. మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రియాంక ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై ఆమె భర్త నిక్ జోనస్ మొదటిసారి స్పందించారు. ఈ సినిమా గురించి ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు.

"తను 14 నెలల నుంచి ఓ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. 'ఆర్ఆర్ఆర్' లాంటి గొప్ప చిత్రాన్ని రూపొందించిన రాజమౌళి దీన్ని రూపొందిస్తున్నారు. ఆయన నుంచి వస్తోన్న మరో భారీ చిత్రమిది. అద్భుతంగా ఉండనుంది" అని చెప్పారు. ఈ సందర్భంగా నిక్ భారతీయ చిత్రాల గురించి మాట్లాడారు. తనకు ఇండియన్ సినిమాలు అంటే ఎంతో ఇష్టమన్నారు. గొప్ప చిత్రాలు ఉన్నాయని కొనియాడారు. భారతీయ సంగీతమన్నా అభిమానమన్నారు. భారత్‌లో ఉమ్మడి కుటుంబవ్యవస్థ ఉందని అది తనకు చాలా ఇష్టమన్నారు. ఏదైనా వేడుక జరిగినప్పుడు అందరూ కలిసి సరదాగా ఉంటారని తెలిపారు. 'వారణాసి' విషయానికొస్తే.. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీ 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.

# అర్జిత్ సింగ్‌ను కలవడానికి కారణమిదే: ఆమిర్ ఖాన్



ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన ప్రముఖ సింగర్ అర్జిత్ సింగ్‌ను బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ కలవడం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. రిటైర్మెంట్ గురించి మాట్లాడడానికే వెళ్లారని.. ఆ నిర్ణయం వెనక కారణం తెలుసుకోవడానికి వెళ్లి ఉంటారని అందరూ అనుకున్నారు. తాజాగా దీనిపై ఆమిర్ క్లారిటీ ఇచ్చారు. తన సినిమా కోసం వెళ్లినట్లు చెప్పారు."సినిమాలకు పాడడం మానేయవద్దు అని కాని, తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని చెప్పడానికి కాని నేను వెళ్లలేదు. దాన్ని పరిశీలించుకోమని మాత్రం అడిగాను. అయితే నా ప్రయత్నాలేవీ ఫలించలేదు. అతడు బలంగా నిర్ణయం తీసుకున్నాడు. 'ఏక్ దిన్' పాటల గురించి చర్చించాను. నాకోసం పాడమని అడిగాను. మా అబ్బాయి జునైద్ అంటే అర్జిత్‌కు ఇష్టం. తన కోసం పాడటానికి అంగీకరించారు. ఆయన రిటైర్మెంట్ ప్రకటించడానికి ముందే ఈ చిత్రానికి సైన్ చేశారు. అందుకే దాన్ని పూర్తి చేస్తానని మాట ఇచ్చారు. ఇందులో ఐదు పాటలు ఉన్నాయి. అన్నీ ఆయనే పాడనున్నారు" అని ఆమిర్ తెలిపారు.అర్జిత్ సింగ్ ఇటీవల ప్లేబ్యాక్ సింగింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్లేబ్యాక్ సింగర్‌గా ఇకపై కొత్త ప్రాజెక్టులు అంగీకరించనని వెల్లడించారు. దీనివెనక ఎన్నో కారణాలు ఉన్నాయని తెలిపారు. ఎప్పటినుంచో ఈ నిర్ణయం తీసుకుందాం అనుకున్నట్లు వెల్లడించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,ఫిబ్రవరి,11,2026



# ఆకేపాటి అబద్దాలు చెప్పకు. కొమరా వెంకట నరసయ్య ఆశ్చర్యం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి10:**
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తుడైన వైఎస్ఆర్సిపి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి 2014 నుండి 2019 వరకు తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడాన్ని ఆ వెంకటేశ్వర స్వామి కూడా క్షమించడు, అని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఒంటిమిట్టలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూవైయస్సార్ ప్రభుత్వ హయంలో పామ్ ఆయిల్ లో రసాయన లు కల్తీ చేసి తిరుమల లడ్డు తయారు చేసిన విషయాన్ని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రచార మాధ్యమాల్లో మార్మోగిపోయిన కూడా జగన్ రెడ్డి ప్రభుత్వ తప్పిదాన్ని ఇంకా మభ్యపరచాలని చూడ్డం చాలా, ఆశ్చర్యకరం మరియు విడ్డూరమని ఆయన అన్నారు . తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధికి ప్రతి ఏడాది కాలినడకన వందలాది మంది భక్తులతో పాదయాత్రగా నడిచి వెళ్లే రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఈరోజు వైవి సుబ్బారెడ్డి హయంలో జరిగిన ఘోర తప్పిదాన్ని ఆ స్వామి భక్తుడైన ఎమ్మెల్యే ఒప్పుకోకపోవడం చాలా ఆశ్చర్యకరమైన విషయమని నరసయ్య అన్నారు. భారతదేశంలోని కోట్లాదిమంది హైందవుల విశ్వాసాన్ని అతి దారుణంగా దెబ్బతీసి తిరుమల పవిత్రతకు తీరని మచ్చ తెచ్చి సుమారు 20 కోట్ల తిరుమల లడ్డూలను తయారు చేయించిన అసమర్థ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని వెంటనే సిబిఐ సిట్ ముద్దాయిగా చేర్పించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2014 నుండి 2019 వరకు ఉన్న టిడిపి ప్రభుత్వం హయాంలో కూడా లడ్డులో కల్తీ జరిగిందని ఆకే పాటి చెప్పడం ప్రజలు విశ్వసించరని ఆయన అన్నారు. టిటిడి చైర్మన్ గా వైవి సుబ్బారెడ్డి చేసిన ఘోరమైన తప్పిదాన్ని హిందూ సమాజం మొత్తం అసహ్యించుకుంటుందని ఆయన చెప్పారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ కేసులో సంబంధం ఉన్నవారికి ఆ దేవదేవుడు కచ్చితంగా రాబోయే రోజుల్లో శిక్ష విధిస్తాడని కొమరా వెంకట నరసయ్య జోష్యం చెప్పారు.

# బెల్లపు ఊట ధ్వంసం



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 10, జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామ శివారు, తొర్రిగెడ్డ కాలువ గట్టున మంగళవారం 8 డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన సుమారు 1600 లీటర్ల బెల్లపు ఊటను, తన సిబ్బందితో కలిసి ధ్వంసం చేసినట్లు ఎస్సై డి రామ్ కుమార్ తెలిపారు. అలాగే సారా తయారీ సామాగ్రితో పాటు 7 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, సదరు బట్టి నిర్వాహకుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# వీరభద్రేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ విజయేంద్రప్రసాద్





**తూర్పుగోదావరి జిల్లా,(పట్టిసీమ) రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 10, జనసముద్రం న్యూస్ :**
ప్రసిద్ధ శైవ క్షేత్రమైన పట్టిసీమ శ్రీ వీరభద్రేశ్వర స్వామి వారిని రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీ రచయిత విజయేంద్రప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వీరభద్రరావుతో కలిసి ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజానగరం అసెంబ్లీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఓపెన్ డే'




**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 10, జనసముద్రం న్యూస్ :**
కమీషనరేట్ ఆఫ్ కాలెజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం 'ఓపెన్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు కళాశాలలోని సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ తరగతి గదులు, 10 వేలకు పైగా పుస్తకాలున్న లైబ్రరీ మరియు విశాలమైన క్రీడా మైదానాన్ని ప్రదర్శించారు. జవహర్ నాలెడ్జ్ సెంటర్ ద్వారా లభించే కంప్యూటర్ శిక్షణ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ మరియు ఎన్ ఎస్ ఎస్ విభాగాల ప్రాముఖ్యతను అధ్యాపకులు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం మాట్లాడుతూ ఈ ప్రాంత రైతుల దాతృత్వంతో ఏర్పాటు చేసిన 10 ఎకరాల సువిశాల ప్రాంగణంలో, అంకితభావం గల అధ్యాపకుల పర్యవేక్షణలో నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు.
నెక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్ కలిగిన ఈ కళాశాలలో చేరి, విద్యార్థులు తమ భవిష్యత్తును సుస్థిరం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగేశ్వరరావు, మాధవ్, సుబ్బారావు, సుధామయి, మీనాక్షి, సత్య, వెంకటేష్, ఫణీంద్రకుమార్, లైబ్రేరియన్ శివ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు మండలంలో 'సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్' ప్రారంభం.



**కొయ్యూరు,జన సముద్రం న్యూస్.పీబ్రవరి తేది 10**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలో వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు 'సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్' ను అధికారులు ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు పనిచేయని అన్ని హ్యాండ్‌పంపులను గుర్తించి,వాటిని మరమ్మతులు చేసి తిరిగి వర్కింగ్ కండిషన్‌లోకి తీసుకురావడం జరుగుతోంది.
గ్రామీణ ప్రజలకు నిరంతరంగా తాగునీరు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.
ఈ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం ఆధ్వర్యంలో,కొయ్యూరు ఏఈఈ పర్యవేక్షణలో చేపడుతున్నారు.వేసవిలో నీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు.

# చిట్టెంపాడురామన్నపాలెం గ్రామాల్లో చేతిపంపులు నిరుపయోగండ రానున్న వేసవిలో నీటి కష్టాలు తప్పవా..?



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.పీబ్ర వరి తేది 10**
అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం పరిధిలోని చిట్టెంపాడు పంచాయతీకి చెందిన చిట్టెంపాడు,రామన్నపాలెం, గ్రామాల్లో ఉన్న చేతి పంపులు ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా మారిపోయాయి. దశాబ్దాలుగా ఈ గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చిన ఈ చేతిపంపులు,ఇంటింటికీ కుళాయి నీరు వచ్చిన తర్వాత అధికారుల నిర్లక్ష్యం వల్ల పాడైపోయి మరమ్మత్తుల్లేకుండా వదిలేయబడ్డాయి.ఇప్పటికే కొన్ని చేతిపంపులు తుప్పుపట్టి, కొన్ని పూర్తిగా పనిచేయని స్థితిలో ఉన్నాయి. రానున్న వేసవి కాలంలో విద్యుత్ కోతలు ఏర్పడితే ఇంటింటి కుళాయిలు ఉన్నప్పటికీ మంచినీటి కష్టాలు తప్పవనే ఆందోళన ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.వేసవిలో నీటి కష్టాలు తప్పవని భయపడుతున్న ప్రజలు, ప్రత్యామ్నాయంగా ఉపయోగపడే చేతిపంపులను వెంటనే మరమ్మత్తులు చేసి తిరిగి వినియోగంలోకి తేవాలని అధికారులను కోరుతున్నారు.గ్రామాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జీలుగుమిల్లిలో ఏపీడబ్ల్యూజేఫ్ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు, ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 10, పోలవరం నియోజకవర్గం,**
జీలుగుమిల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పోలవరం నియోజకవర్గ స్థాయి ఏపీడబ్ల్యూజేఎఫ్(ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు, ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జగదీశ్వరి లు సభను ఉద్దేశించి మాట్లాడుతూ...
సమాజంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, పాలకులు ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు, ప్రత్యేకించి గ్రామీణ, ఏజన్సీ ప్రాంతాల్లోని సమస్యలను ధైర్యంగా వెలుగులోకి





తీసుకువస్తూ ప్రజలకు న్యాయం చేయడంలో జర్నలిస్టులు కీలక బాధ్యత వహిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని, భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం పూర్తిగా అందిస్తానని హామీ ఇచ్చారు,
అలాగే పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో జర్నలిస్టుల సూచనలు, సలహాలు స్వాగతిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు. రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, బాసిన రాజబాబు , గుడపాటి అరుణ్ కుమార్,బండారు అనిల్,చిర్రి శ్రీనివాస్,కోలా మధు,వనమా రాంబాబు, రాయి సుబ్బారావు, ఏపీ డబ్ల్యు జె ఎఫ్ జర్నలిస్టులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమాచ పల్లె సర్పంచ్ మాయాజాలం

## భీమిశెట్టి చింతయ్య పేరుతో ఉన్న ఇంటికి సర్పంచ్ మెరువ శివ నారాయణ పేరుతో ఇంటి పన్నుప్రత్యక్షం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 10:**
ఒంటిమిట్టమండలం కొండమాచపల్లి పంచాయతీలో బీమి శెట్టి చిన్నయ్య పేరుతో ఉన్న ఇంటికి సర్పంచ్ మెరువ శివ నారాయణ పేరుతో ఇంటి పన్ను ఆన్లైన్ చేసి సర్పంచ్ తన మాయాజాలాన్ని ప్రదర్శించారు. కొండమాచపల్లి గ్రామపంచాయతీలో భీమి శెట్టి చిన్నయ్య ఇంటి కి కొన్ని సంవత్సరాలుగా ఇంటి పన్ను కడుతున్నాడు డోర్ నెంబర్1/129 భీమిశెట్టి చిన్నయ్య వ్యాపార రిత్య హైదరాబాదుకు పోతుంటారు ఇది అదును చూసి సర్పంచ్ మెరువ శివ నారాయణ గత సంవత్సరం గ్రామపంచాయతీ అధికారులు కలిసిఇంటి పన్నునుఆన్లైన్ చేసినారు ఆన్లైన్ చేసేటప్పుడు భీమిశెట్టి చిన్నయ్య తొలగించి సర్పంచ్ మేరువ శివ నారాయ పేరు ఆన్లైన్లో ఎక్కించుకొని 2024-2025 సంవత్సరానికి జూన్ 20వ తేదీ 343 తను పేరుతో ఇంటి పన్ను కట్టినాడు ఫస్ట్ సంవత్సరం చిన్నయ్య సెల్ నెంబరు ఉన్నది 2025-2026 సంవత్సరంనవంబర్ 20వ తేదీన 364 రూపాయలు తన పేరుతో రెండోసారి కూడా కట్టున్నారు భీమి శెట్టి చిన్నయ్యను తొలగించి సర్పంచ్ మేరు శివ నారాయణ పేరును ఆన్లైన్ లోకి ఎక్కించి తను సెల్ నెంబర్ కూడా ఎక్కించుకొని ఉన్నారుఏవిధంగాఎక్కించారు ఏ అధికారిఎక్కించారు ఆన్లైన్లో ఒకరి పేరు తొలగించి ఒకరి పేరు ఎక్కించుకోవడం ఎక్కడన్నా చూసామా ఈ విధంగా ఇల్లు కబ్జా చేస్తారా చేసిన వారిపైన చేయించుకున్న వారిపైన క్రిమినల్ కేసుపెట్టి ఇంకొకసారి ఈ విధంగా చేయకుండా కఠిన చర్యలు తీసుకోవలి 24- 25 ఇంటి పన్ను భీమిశెట్టి చిన్నయ్య పేరుతో కట్టించుకుని రసీదు కూడా ఇచ్చి ఉన్నారు 24- 25 సంవత్సరము సర్పంచ్ పేరుతో ఇదే డోర్ నెంబర్ పైన ఆన్లైన్లో కట్టున్నారు ఇది ఏం మాయాజాలం ఎవరికి అర్థం కావట్లేదు

# ఫిబ్రవరి 12సమ్మె జయప్రదం చేస్తాం ముక్తా కంఠం తో గర్జించిన జీవియంసి కార్మికులు



**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,ఫిబ్రవరి11**
జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం సిఐటియు చినగంట్యాడ గాజువాక ఆఫీసులో నిర్వహించిరి. జివిఎంసి జోన్ పరిధి వార్డులలో పనిచేస్తున్న పర్మినెంట్/కాంట్రాక్టు వర్కర్స్ పెద్ద సంఖ్యలో హాజరైరి. ఈనెల 12వ తేది న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా కొత్త గాజువాక పెట్రోల్ బంక్ నుండి ర్యాలీ ప్రదర్శన జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు.
జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్ బాధ్యులు గొలగాని అప్పారావు నక్క నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు టి. నూక రాజు, గౌరవ అధ్యక్షులు పి. వెంకట్ రెడ్డి , మాట్లాడుతూ, ఈ న్యూ లేబర్ కోడ్స్ వల్ల ముఖ్యంగా.. కాంట్రాక్టర్స్ కు లాభం, కార్మికులకు నష్టం. సాధించుకున్న 29- కార్మిక చట్టాలు రద్దవుతాయి. 8 గంటల పనిని 12 గంటలు చేయాల్సి ఉంటుంది. సమ్మె చెయ్యకుండా ఏ హక్కు రాలేదు. ఆ హక్కును నీరుగార్చారు. కొత్త ఫార్ములా వలన జీతాలు తగ్గుతాయి. చట్టాలను ధిక్కరించే యజమానులకు శిక్షలు ఉండవు.
అదే శిక్ష కార్మికులకు వేస్తారు. పిక్స్ డ్ టెర్మ్ ఎంప్లాయి మెంట్ వలన పని భద్రత ఉండదు. పోరాడే యూనియన్ల పరిస్థితి ప్రశ్నర్థకం అవుతుంది. ఏ హక్కు ఊరకనే రాలేదు. పోరాడి సాధించుకున్నారు. అందుకే ఈ సమ్మె సక్సెస్ కోసం ఉదయం 10.00 గంటలకు కొత్త గాజువాక సెంటర్‌పెట్రోల్ బంకు వద్దకు హాజర కావాలన్నారు. రాము గణేష్ సత్యవతి సూర్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ పాఠశాల నందు మానవతా ఆధ్వర్యంలో నైతిక విలువలపైన అవగాహన కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10**
మంగళవారం కె.జి.బి.వి- హైస్కూల్ నందు పదవ తరగతివిద్యార్థులకునైతిక విలువలకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాన్ని మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రిన్సిపాల్ యమ్. నాగలక్ష్మి కార్యక్రమాన్ని నడిపించారు.
ఈకార్యక్రమంలోమానవతాచైర్మన్ బాలసుబ్రహ్మణ్యం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమ ధర్మ మార్గాలను అనుసరిస్తూ శాంతి సమాజానికి బాటలు వేయాలని సూచించారు.
అధ్యక్షుడు టి. ఉమాపతిరెడ్డి మాట్లాడుతూ దైవమే తల్లిదండ్రుల రూపంలో ఈ భూమి మీద అవతరించారని పేర్కొన్నారు.
అందరి ముందు మనం ఎలా మంచిగా మెలగాలని అనుకుంటామో వ్యక్తిగతంగా కూడా అలా మంచిగానే నడుచుకోవాలని తెలియజేసినారు.
ఉపాధ్యక్షుడు (కెరీర్ గైడెన్స్) కొలిమి.పక్కిరయ్య మాట్లాడుతూ మంచి విద్యతో విలువలను వదలని



ప్రవర్తనతో సమాజంలో శాంతి సుస్థిరతకు పాటుపడాలని ఉద్బోధించారు. అలాగే ఆపదలో ఉన్న వారిని కాపాడే సంస్థ మానవత అని తెలియజేశారు.
విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని విలువలతో కూడిన ప్రవర్తనతో నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.
తదనంతరం మెరిట్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమానం తో పాటు సర్టిఫికెట్



ఇవ్వడం జరిగింది.
-డాక్టర్- దేశాయి. మార్కారెడ్డి అందజేసిన విద్యార్థి మంచి భవిష్యత్తు దీక్ష - ప్రవర్తన నియమావళి (30 రోజుల) పాంప్లేట్ విద్యార్థులందరికీ అందజేయటం జరిగింది.
ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం, అధ్యక్షులు టి. ఉమాపతి రెడ్డి, కన్వీనర్ అరె. శివయ్య, ఉపాధ్యారాల్లు ఇంద్రావతి, ఉమాదేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్ర సమ్మెను జయప్రదం చేయండి బైక్ ర్యాలీలో కార్మిక సంఘాలు పిలుపు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఫిబ్రవరి 10;**
ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి అని పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలో జరిగిన బైక్ ర్యాలీ లో కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ బైక్ ర్యాలీ లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు ఏఐటియుసి నాయకులు రోడ్ద అంజిరెడ్డి, సిహెచ్ నాగేశ్వరావు కోయ శ్రీను, యు.రాజు, ఎస్కే సైదా, ఎస్.ఆంజనేయులు నాయక్, డి.శివకుమారి, షేక్.శిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, మేడం ఆంజనేయులు, బోసు, మాధవి, తులసి, రమణ, పద్మావతి , జీవరత్నం, జానీ, మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఉమాపతి రెడ్డి ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న మౌర్య రెడ్డి






**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10**

మంగళవారం రోజు మధ్యాహ్నం మండలంలోని అనంతపురం గ్రామం చౌటపల్లిలో గల మాజీ ఎంపీటీసీ ఉమాపతి రెడ్డి ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారిచ్చిన తేనేటి విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి" గారి మేనల్లుడు,టీడీపీ యువ నాయకుడు మౌర్య రెడ్డి.. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మదన్మోహన్,టీడీపీ నాయకులు లోమడ జయరాం రెడ్డి,డీలర్ శివారెడ్డి,అర్షద్ మరియు గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు....

## శ్రీ అనంతపురం గంగమ్మతల్లి పోస్టర్ను విడుదల చేసిన మౌర్యా రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి ,జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 10**

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మిన్నంరెడ్డి మౌర్యా రెడ్డి పూజా కార్యక్రమం అనంతరం ఫిబ్రవరి 18,19 తేదీలలో జరగబోవు శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ జాతర కు సంబంధించి, ఆహ్వాన పత్రికలను మరియు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకులు మిన్నంరెడ్డి, మౌర్యా రెడ్డి

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ , ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసులు ,సీఐ కృష్ణంరాజు, ఎస్సై శోభ,ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్,మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం హాస్పిటల్కమిటీసభ్యులుకొండూరువెంకటరామరాజు, యాగంటి పాపయ్య , సిద్ధక వెంకటరామిరెడ్డి సర్పంచులు, లక్ష్మీనారాయణ, కేశవయ్య, మండ్ల రామాంజనేయులు, రెడ్డప్ప రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, మూగి రమణ, చింతకుంటపల్లి బాబు, కిరణ్, తుమ్మల మల్లికార్జున, గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు, చిట్లూరు చలపతి,తదితరులు ఉన్నారు

## శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణ లో.
## కీ"శే"బొంకూరి కోటయ్య ధర్మపత్ని భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఫిబ్రవరి 10;**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహాయంతో శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో మంగళవారం దాతలుగా కీర్తిశేషులు బొంకూరి కోటయ్య ధర్మపత్ని భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు బొంకూరి వెంకటేశ్వర్లు ధర్మపత్ని నాగమణి, బొంకూరి శివ నాగ ధర్మపత్ని శివ సరోజిని మనవళ్లు రఘునాధరావు, ఆంజనేయ ప్రసాద్ దాతలువారి కుటుంబ సభ్యులు సహకరించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు పల్లా పద్మ, పోలిశెట్టి జయ, మిట్టపల్లి రమ, చింతల శారద, వుటుకూరి వెంకాయమ్మ, బొగ్గారపు పార్వతి, కోట వరలక్ష్మి, సూరే గీత, భవనారి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవాలయం హుండీ ఆదాయం 5,28,846



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం నందు వెలసిన శ్రీ గంగమ్మ దేవత దేవస్థానం నందు పర్మినెంట్ హుండీ లను 10.02.2026 న లెక్కించిన వివరములు అమ్మవారి హుండీ ఆదాయం రూ.5,28,846 /-లు. శ్రీ గంగమ్మ దేవత దేవస్థానం నందు పర్మినెంట్ హుండీ లు పహణి కార్యక్రమం 30.06.2025 వ తేది నుండి 10.02.2026 వరకు వచ్చిన హుండీ ఆదాయం రూ.5,28,846/-లు లను ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లక్కిరెడ్డిపల్లి బ్రాంచ్ వారికి స్వాధీనము చేసి దేవస్థానం అకౌంట్ నందు జమ చేయడమైనది. ఈ హుండీ కౌంటింగ్ కార్యక్రమం దేవదాయ శాఖ తనిఖీ అధికారి కడప డివిజన్ శ్రీ సి. శివయ్య గారి పర్యవేక్షణలో జరిగినది. ఈ కౌంటింగ్ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ శ్రీ సోడి వేంకటేశ్వర్లు ,ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీకె . శ్రీనివాసులు మరియు , లక్కిరెడ్డిపల్లి బ్యాంకు సిబ్బంది , పోలీస్ సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు ఆదిమూలం చిన్నప్ప, రెడ్డి శేఖర్ పాల్గొన్నట్లు తెలియజేసినారు.

## కొమరోలులో ఢీకొన్న రెండు లారీలు



**కొమరోలు, ఫిబ్రవరి 10 (జనసముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో కడప-గుంటూరు జాతీయ రహదారిపై కత్తులవాని పల్లె గ్రామ సమీపంలో సోమవారం రాత్రి రెండు గంటల సమయంలో రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో డీసీఎం లారీ కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు గాయాలు కాగా 108 ద్వారా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డీసీఎం లారీ రోడ్డుపై పడిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, కొమరోలు నైట్ బీట్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## యర్రబాలెం లో యువకుడి పై హత్యాయత్నం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 9;**



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మయ్య

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలోని పట్లవీడు గ్రామానికి వెళ్ళే మూలమలపు వద్ద సోమవారం రాత్రి 9.30ని.ల సమయం లో పట్లవీడు గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ళ లక్ష్మయ్య ముటుకూరు నుండి తన స్వగ్రామమైన పట్లవీడు స్కూటీ పై వెళ్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు బండరాళ్లతో దాడి చేశారు. తీవ్ర రక్తస్రావంతో పడి ఉన్న లక్ష్మయ్య ని పట్లవీడు టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు చొరవ తీసుకొని 108 అంబులెన్స్ లో మాచర్ల ప్రభుత్వాసుపత్రి కి తరలించటం జరిగింది. ఇక అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం నర్సరావుపేట కి తరలించారు. వెల్దుర్తి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పట్లవీడు, యర్రబాలెం గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 10;**

సోమవారం జరిగిన ఉప్పుతోళ్ళ లక్ష్మయ్య పై దాడి నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా యర్రబాలెం, పట్లవీడు గ్రామాల్లో వెల్దుర్తి ఎస్ఐ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది.

## ఉల్లిపాయల మాటున గంజాయి స్మగ్లింగ్ గుట్టురట్టు చేసిన అన్నమయ్య జిల్లా పోలీసులు

**- రూ. 44.65 లక్షల విలువైన దాదాపు 179 కేజీల గంజాయి స్వాధీనం.**
**- ఒక ఆటో, ఇద్దరు నిందితుల అరెస్ట్ మరో నలుగురి కోసం గాలింపు.**
**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ.**





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 10:**

జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసు యంత్రాంగం మరో భారీ గంజాయి స్మగ్లింగ్‌ను ఛేదించింది. ఉల్లిపాయల వ్యాపారం ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ముఠాను మదనపల్లె తాలూకా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం జిల్లా ఎస్పీ మీడియాకు వివరాలు వెల్లడించారు.

**ఘటన వివరాలు.**

ఎస్పీ గారి ఆదేశాల మేరకు, మదనపల్లె డీఎస్పీ ఎస్. మహేంద్ర పర్యవేక్షణలో మదనపల్లె తాలూకా ఇన్స్పెక్టర్ కె. కళా వెంకటరమణ మరియు సిబ్బంది నిన్న (09-02-2026) మదనపల్లె తిరుపతి ప్రధాన రహదారిలోని యర్రగానిమిట్ట వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో వస్తున్న ఒక నంబర్ లేని లగేజీ ఆటోను తనిఖీ చేయగా, పైన ఉల్లిపాయల బస్తాలు పేర్చి ఉన్నాయి. పోలీసులకు అనుమానం వచ్చి లోతుగా తనిఖీ చేయగా, ఉల్లిపాయల కింద తొమ్మిది బస్తాల్లో దాచిన దాదాపు 179 కేజీల గంజాయి బయటపడింది. దీని విలువ సుమారు రూ. 44,65,000/- (నలభై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) ఉంటుందని అంచనా.

**అరెస్టయిన నిందితులు..**

పోలీసులు నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా వారి వివరాలు ఇలా ఉన్నాయి..

1. ఆవుల నాగరాజ (23): ఆటో డ్రైవర్, చంద్ర కాలనీ, మదనపల్లె.
2. ఆవుల సుగుణ (29): చంద్ర కాలనీ, మదనపల్లె.

వీరిపై మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 49/2026 కింద కేసు నమోదు చేశారు.

ఈ ముఠాలో ఉన్న మరో నలుగురు వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.

యువత భవిష్యత్తుతో ఆడుకుంటే కఠిన చర్యలు

**ఎస్పీ హెచ్చరిక:**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "మదనపల్లె పరిసర ప్రాంతాల్లో యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచాం. గంజాయి రవాణా చేసినా, విక్రయించినా చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో సహకరించాలి" అని కోరారు. భారీ గంజాయిని పట్టుకున్న మదనపల్లె తాలూకా పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ

ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## సీఎం చంద్రబాబు నాయుడు పై విమర్శలతో విరుచుకుపడ్డ మదనపల్లె వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్

**- రాజకీయ ప్రయోజనాలు తప్ప భక్తుల మనోభావాలు పట్టని సిఎం చంద్రబాబునాయుడు, కూటమి నేతలు**
**శ్రీవారి లడ్డు నుంచి శ్రీశైలం మల్లన్న లడ్డు వరకు రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు ఆరోపణలు...!**
**మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 10:**

భక్తుల మనోభావాలతో సిఎం చంద్రబాబునాయుడు, కూటమి నేతలు ఆటలు ఆడుతూ రాజకీయ స్వప్రయోజనాల కోసం శ్రీవారి లడ్డు నుంచి శ్రీశైలం మల్లన్న లడ్డు వరకు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మండిపడ్డారు. మదనపల్లె అవెన్యూ రోడ్డు లోని వైయస్సార్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోకూటమిప్రభుత్వం,సిఎంచంద్రబాబునాయుడు తీరుపై విమర్శలు గుప్పించారు. ప్రపంచంలోని కోట్లాది మంది భక్తుల విశ్వాసం, నమ్మకం దెబ్బ తీసే విధంగా పవిత్రమైన లడ్డు ప్రసాదంపై రోజుకో రీతిన ఆరోపణలు చేయడం సిఎం చంద్రబాబునాయుడు దిగజారుడు రాజకీయానికి పరాకాష్ఠ అంటూ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అందులో భాగంగా కల్తీ మద్యం అని ఒకసారి, వివేకానందరెడ్డి హత్య మరోసారి, చివరకు శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని దుష్ప్రచారం మొదలు పెట్టారని విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ కూటమి నేతలు తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని ప్రచారం చేశారని, సిఎం చంద్రబాబునాయుడు చేసిన ఆరోపణలపై వైయస్సార్ సిపి, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, బీజేపీ నేత సుబ్రమణ్యం స్వామి సుప్రీంకోర్టును ఆశ్రయించారని, సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ ఏర్పాటు చేసిందని గుర్తు చేసారు. ఇందులో ఇద్దరు సీబీఐ అధికారులు ఉంటే మరో ఇద్దరు రాష్ట్ర ప్రభుత్వ అధికారులే ఉన్నారని, చివరకు లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు గానీ, గొడ్డు మాంసం కొవ్వు గానీ, పంది కొవ్వు గానీ లేదని ఎన్‌డీఆర్‌ఏ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు తేల్చినా ఇంకా చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ లు దుష్ప్రచారాలు ఆపడం లేదని విమర్శించారు. చంద్రబాబుకు జగన్మోహన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని, చివరకు నిద్రలో కూడా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు జగన్మోహన్ రెడ్డి కలవరిస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్కువ ధరకు నెయ్యి వస్తుందా? అని అంటున్నారు సరే, చంద్రబాబు హయాంలో తక్కువ ధరకే నెయ్యి కొనుగోలు చేయలేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో సరఫరా జరిగి రిజెక్ట్ చేసిన ట్యాంకర్ల నుంచి తీసుకున్న శాంపిళ్ల మీదే ప్రస్తుతం కేసు నడుస్తోందని, ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీ నుంచే రూ.320, రూ.321కి సరఫరా జరిగింది వాస్తవం కాదా..? అంటూ నిలదీస్తారు. సిట్ నివేదికలో వాస్తవాలు బయటకు రావడం సిఎం చంద్రబాబునాయుడు, కూటమి నేతలకు రుచించడం లేదని, తాను ఆరోపణలు అపద్ధమని తేలడంతో మళ్లీ దుష్ప్రచారం చేస్తున్నారని, తాము చెప్పిందే సుప్రీంకోర్టు, సీబీఐ నివేదికలో రావాలన్నట్లుగా ఆరోపణలు చేయడం వారి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా శ్రీవారి లడ్డూను మహాప్రసాదాన్ని తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నాడని, జంతువుల కొవ్వు లేదని తేలడంతో లడ్డూలో కెమికల్స్ కలిశాయని మరో దుష్ప్రచారానికి దిగారని విమర్శించారు.


బాత్‌రూంలో కలిపే కెమికల్స్ శ్రీవారి లడ్డూలో కలిపారనిచెప్పడానికినోరెలావచ్చిందనిప్రశ్నించారు..? ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని, శ్రీవెంకటేశ్వర స్వామికి క్షమాపణలు చెప్పి పాప పరిహారం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసాద్ బాబు, శ్రీనివాసులు, సుధాకర్, సీనియర్ నాయకులు మయూరి రఘునాథరెడ్డి, కొత్తపల్లి మహేష్, మధు, సుబ్బు, మిలిటరీ మల్లికార్జున, చెన్నకేశవ, అనిల్ కుమార్ రెడ్డి , శ్రీకాంత్, చలపతి, చరణ్, అక్కుల్ రెడ్డి, నరసింహారెడ్డి, బాలాజీ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ లో ప్రతిభ చూపిన జితిన్

**- అభినందిస్తున్న స్కూల్ సిబ్బంది**
**- సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు బంధు మిత్రులు**

**జనసముద్రం న్యూస్,సింహాచలం,**
**విశాఖపట్నం,ఫిబ్రవరి11**

వైజాగ్ స్టీల్ ప్లాంటు లో నిర్వహించినా అబాకస్ పోటీలో 10,000మంది విద్యార్థులు నగర నలుమూలల స్కూల్ విద్యార్థులు పాల్గొనగా విశాఖ నగరంలోని ప్రహ్లాదపురం ప్రాంతానికి చెందినా బాపు విద్యానికేతన్ స్కూల్ లో 3వ తరగతి చదువుతున్నా కొయ్యాన జితిన్ వెంకట్ యాదవ్ విజేతగా నిలిచాడు,, మరియు విజయవాడలో ఈ నెల 14వ తారీఖున జరిగే రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపిక అవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు,,పలువురు పెద్దలు, స్కూల్ సిబ్బంది,అబాకస్ లో ప్రతిభ చూపిన జితిన్ ను అభినందిస్తున్నారు,రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజయం సాధించాలనీ కోరుకుంటున్నట్లు చెప్పారు,, జితిన్ అబాకస్ లో ప్రతిభ చూపడం పట్ల జితిన్ తాతయ్య రాంబాబు,నాన్నమ్మ మీనా హర్షం వ్యక్తం చేశారు,,



## ఈ నెల 16 నుంచి సహాయ నిరాకరణ కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి విన్నవించిన రెవెన్యూ అధికారుల సంఘం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 10;**





జివిస్ డబ్ల్యూఎస్ మరియు రెవెన్యూ శాఖ పై రెండు శాఖలకు సంబంధించి వారు అప్పగించే పనులలో విఆర్వోలు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు. ఒక ప్రక్క జి ఎస్ డబ్ల్యు ఎస్ డిపార్ట్మెంట్ వారి యూనిఫైడ్ సర్వే, సీనియర్ సిటిజన్స్ ఈ కేవైసీ సర్వే, మనమిత్ర, మరియు పురమిత్ర తదితర పనులు అప్పగిస్తున్నారు. అదే సమయంలో రెవెన్యూ శాఖ నుండి పి జి ఆర్ ఎస్ అర్జీల సర్వే, రెవెన్యూ క్లినిక్ అర్జీల సర్వే, రైతుల నుండి వాటర్ టాక్స్ కలెక్షన్, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు, ఆలస్య జనన మరియు మరణ ధ్రువపత్రముల జారీ విషయములో ఎంక్వయిరీలు, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్స్ ఎంక్వయిరీలు తదితర సర్వేలు ఇంకా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నవి. ఇవన్నీ ఒక్క విఆర్ఓ మాత్రమే చేయాలి. ఇందులకు గాను వీఆర్వోలు సతమతమవుతున్నారు. వీరికి ఆదివారం, పండుగ సెలవులు కూడా ఉండవు. ఈ పని ఒత్తిడి తగ్గించమని వీఆర్వోలను రెవెన్యూ శాఖ పనులను మాత్రమే కేటాయించాలని ఆ విధంగా ప్రభుత్వానికి తెలియజేయవలసినదిగా మరియు ది.10-02-2026 వ తేదీ నుండి వర్క్ టు రూల్ చేయుటకుఅప్పటికి మా సమస్యలు పట్టించుకోకపోతే ది.16-02-2026 వ తేదీ నుండి సహాయ నిరాకరణ కార్యక్రమం చేస్తామని ప్రభుత్వానికి విన్నవిస్తూ శ్రీయుత జిల్లా కలెక్టర్ పల్నాడు వారికి మరియు శ్రీయుత జాయింట్ కలెక్టర్ పలనాడు వారికి పల్నాడు జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరపున మెమోరాండం ది.09-02-2026 న ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరుమళ్ళ నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏవి రఘునాధ బాబు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ మోహన్ రాజు, జిల్లా ట్రెజరర్ షేక్ అబ్దుల్ నబీ,సత్తెనపల్లిడివిజన్ అధ్యక్షులు వి.వెంకటరామిరెడ్డి, గురజాల డివిజన్ అధ్యక్షులు కడియం రాజు, ఉపాధ్యక్షులు షేక్ ఖాజావలి, వింజమూరు కోటేశ్వరరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయానికి ఇద్దరని సిబ్బందిని నియమించండి

- సమస్యల పరిష్కారానికి ప్రజలు తీవ్ర ఇక్కట్లు.
- నిజవళ్ళిలో 8 మంది సిబ్బంది.
- జంబగుంపలలో 6మంది సిబ్బంది.




**కుందుర్పి, ఫిబ్రవరి 10, జనసముద్రం న్యూస్;**
మండల పరిధిలోని జంబుగుంపల గ్రామ సచివాలయంకు ఇద్దరు సిబ్బందిని తాత్కాలికంగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఓ,ఆనందు అధికారిను ఆ గ్రామస్తులు పలువురు కోరారు. ఆ గ్రామ సచివాలయంలో కేవలం 6 మంది సిబ్బంది కలరు. దీంతో గ్రామ సచివాలయ సమస్యలు

పరిష్కరించుకోవాలంటే అధికారులు ఇద్దరు కొరతతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడాని, తీవ్ర ఇక్కట్లు తప్ప లేదని ఆ పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారం సచివాలయ పరిధిలో 28 క్లస్టర్లు కలవు .
ఈ గ్రామ పంచాయతీలోని కొలిమిపాలెం ,అప్పాజీపాలెం,జంబగుంపల,కెంచంపల్లి,కలిగులిమి ఐదు గ్రామాలు కలవు. అయితే సచివాలయ సమస్యలు పరిష్కారానికి ఇద్దరు సిబ్బంది లేకపోగా సమస్యల పరిష్కారం పట్ల ఆలస్యం అవుతుందని ప్రజల ఆందోళన చెందుతున్నారు.

పౌరులకు కులం, ఆదాయ, రేషన్ కార్డులు మార్పులు చేర్పులు, జనన,మరణ సర్టిఫికెట్ లు ఇలా ఎన్నో సమస్యలు సచివాలయం ద్వారా సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది. కనీసం వేరే పంచాయతీ నుంచి అయిన ఇద్దరిని ఈ సచివాలయానికి తాత్కాలికంగా నియమించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆ గ్రామాల ప్రజల ఆకాంక్షించారు. ప్రస్తుతం నిజవళ్ళి సచివాలయంలో 8 మంది సిబ్బందిని కలరు. ఇక్కడ ఎన్,వెంకటం పల్లి ,నిజవళ్ళి రెండు గ్రామాలు కలవు. ఇక్కడ సచివాలయ పరిధిలో 12 క్లస్టర్లు మాత్రమే కలవన్నారు. కనీసం చిన్నపంచాయితీ నుంచి పెద్ద పంచాయతీలోకి ఇద్దరు తీసుకునేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలిని పౌరులు కోరారు. . ఏది ఏమైనా జిల్లా ఉన్నతాధికారి జిల్లా కలెక్టర్ స్పందించి జంబుగుంపల గ్రామా సచివాలయానికి ఇద్దరు సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనవుంది.

# ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం : ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 10**
**నర్సరావుపేట, పల్నాడు జిల్లా;**
పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని ఏఐటియుసి ఆఫీసులో కార్మికులతో కలిసి ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాల పైన కలిసికట్టుగా పనిచేయాలని,జాతీయబ్యాంకులనుకాపాడుకుందాం అని, అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని




గంటల దినాన్ని తగ్గించాలని, లేబర్ కోర్స్ ని రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్దించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు సిపిఐ మండల కార్యదర్శి రోడ్ద అంజిరెడ్డి, పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, కోయ శీను ఫిబ్రవరి 12వ తేదీన ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి గాంధీ పార్క్ వరకు జరిగే ర్యాలీలు కార్మికులు ఉద్యోగులు, రైతులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏచిట్యాల శ్రీనివాసరెడ్డి, యు.రాజు, సిహెచ్. నాగేశ్వరావు, జమ్మలమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న ఎండు గంజాయి పట్టివేత.

**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
ది.10-02-2026 తేదీ న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జీ.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ,. ఈ యస్ కె.తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ సీ సీ హెచ్.శ్రీహరిరావు సిబ్బంది కలిసి మొండికుంట నుంచి అశ్వాపురం వెళ్ళే దారిలో కె వీ ర్ ఫంక్షన్ హాల్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనం ను ఆపి తనిఖీ చేయగా దానిలో 7 కే జి ల ఎండు గంజాయి లభ్యమైంది.
ఇట్టి గంజాయి ని, బడేటి వెంకటేష్ తండ్రి, క్రిష్ణ , తెల్లబెల్లి సూర్యాపేట జిల్లా, మోరుబోయిన గోపయ్య తండ్రీ నాగరాజు వెంగనాయకునిపాలెం,కృష్ణా జిల్లా



ఏపీ , ఒడిశా రాష్ట్రం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని, ఒక ద్విచక్ర వాహనం , ఒక సెల్ ఫోన్ ఇద్దరు ముద్దాయిలను, వీటి మొత్తం విలువ రూ.4,60,000, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది..
ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యంఏ కరీం కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, వీరబాబు లు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో మరో అవినీతి తిమింగలం

## ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఏఈ



**జనసముద్రంన్యూస్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఫిబ్రవరి 10 ;**
పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలంలో చేపట్టిన పనుల తాలుకా బిల్లుల చెల్లింపునకు లంచం డిమాండ్ చేసిన ఏఈని అవినీతి నిరోధక శాఖ పట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ గా పనిచేస్తున్న సత్యనారాయణ సోమవారం రూ. 24 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఇటీవల చేపట్టిన నిర్మాణ పనులకు చెల్లించాల్సిన బిల్లుల కోసం ఏఈ ని కాంట్రాక్టర్ కలువగా లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో సోమవారం వ్యూహం ప్రకారం కార్యాలయంలో రూ.24 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగ నిబంధనలకు వ్యతిరేకంగా లంచాలు డిమాండ్ చేస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని ఏసీబీ ఉన్నతాధికారులు కోరారు.

# కాటవరం, జాలిముడి గ్రామాల్లో నాలుగు రోజులు విద్యుత్ నిలుపుదల

**తూర్పుగోదావరి జిల్లా/ సీతానగరం/ ఫిబ్రవరి 10, జనసముద్రం న్యూస్ :**
కాటవరం, జాలిముడి గ్రామాల్లో ఈ నెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె పి డి నటరాజన్ తెలిపారు. కొత్త విద్యుత్ లైన్ల నిర్మాణ పనుల దృష్ట్యా, ఆ నాలుగు రోజుల పాటు ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు నటరాజన్ తెలిపారు. ఈ గ్రామాల్లోని గృహ అవసరాలతో పాటు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు కూడా కోత విధిస్తున్నట్లు, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరించండి

## మంత్రి అచ్చెన్నాయుడు ని కోరిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 10;**
అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి తోడ్పడమని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ని విజయవాడ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. అచ్చెన్నాయుడు ని కలిసిన వారిలో సి.పి.ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వర రావు, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి వి.తిరుపతిరావు, ఉప ప్రధాన కార్యదర్శి బి.వి చంద్రశేఖర రావు మరియు విహెచ్ ఏ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా సత్వర పరిష్కారానికి తన వంతు చొరవ తీసుకుంటానని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

# రోడ్డు భద్రతనిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

## - ఏఎంవిఐ లు ప్రభాకర్, శాంతి



**నెల్లూరు జిల్లా (గూడూరు)**
**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10:**
ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలు బారి నుండి కాపాడుకోవాలని గూడూరు ఏఎంవిఐలు ప్రభాకర్ శాంతిలు తెలిపారు. చిల్లకూరు పోలీస్టేషన్ సమీపంలో మంగళవారం పోలీస్ రవాణా శాఖ సంయుక్తంగా స్పెషల్ నిర్వహించారు. గూడూరు రవాణా శాఖ ఎం వి ఐ లు ప్రభాకర్, శాంతి లు జాతీయ రహదారిపై వాహదారుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, హెల్మాట్ లను పరిశీలించి జరిమానాలను విధించారు. అనంతరం వారు మాట్లాడుతూ తప్పనిసరిగా వాహనదారులు ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# శివదేవుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.



గర్భాలయంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి.



విద్యుత్ కాంతులతో ఆలయ గోపురం.



ఆలయ ద్వారాలకి పాలిష్ చేస్తున్న ఆలయ సిబ్బంది.

- రేపటి నుంచి ద్వారకాతిరుమలలో శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం.
- 7 రోజులు పాటు జరగనున్న ఉత్సవాలు
- 15న స్వామివారి కల్యాణం.

**జనసముద్రం న్యూస్ , ఏలూరు జిల్లా ఫిబ్రవరి 10 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. దశమి పర్వదినం మొదలుగా ఏడు రోజులపాటు ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. అందులో భాగంగా ద్వారకా తిరుమల దేవస్థానం అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

కళ్యాణోత్సవాలు సమయం దగ్గర పడడంతో స్వామివారి వాహనాలను, ద్వారాలను ముస్తాబు చేశారు.ఇప్పటికే ఆలయం పరిసరాల్లో చలువ పందిళ్లు , ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, విద్యుత్ దీపాలంకారాలు చేశారు.ఇతర పనులు దాదాపుగా పూర్తయ్యాయి.

12న గురువారం దశమి ఉదయం 10.00 లకు వేదపారాయణ ,శ్రీ స్వామివారిని, అమ్మవారిని పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తెలను చేస్తారు.

13న శుక్రవారం ఏకాదశి ఉదయం 8.00 లకు వేదపారాయణ శ్రీ స్వామివారికి అభిషేకము, అమ్మ వారికి కుంకుమార్చన సాయంత్రం 7.00లకు విఘ్నేశ్వరపూజ, శైవ పుణ్యాహవచన మరియు పంచగవ్య ప్రాశన, దీక్షా ధారణ, యాగశాల ప్రవేశము, శివాఅగ్నిప్రతిష్టాపన అంకురార్పణ, మండపారాధనద్వజారోహణ, బలిహరణ జరుగును.

14న శనివారము ద్వాదశి ఉదయం 8.00 లకు వేద పారాయణ, శ్రీ స్వామివారి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రాత్రి 6.00 లకు శ్రీస్వామివారి గ్రామోత్సవం జరుగును.

15న ఆదివారం త్రయోదశి మహాశివరాత్రి ఉదయం 4.00 లకు శ్రీస్వామివారి అభిషేకము మరియు అమ్మ వారికి కుంకుమార్చన తదనంతరము వేదపారాయణరాత్రి9.00 లకు శ్రీవెంకటేశ్వరస్వామి వారిదేవస్థానం వేద పండితులచే " లింగోధ్భవకాల అభిషేకము" తదుపరి శ్రీ స్వామివారి"కల్యాణం"అనంతరంగ్రామోత్సవం జరుగును.

16న సోమవారం చతుర్దశి ఉదయం 8.00 లకు వేదపారాయణ, శ్రీస్వామి వారికి అభిషేకము, శ్రీ అమ్మవారికి కుంకుమార్చన, సాయంత్రం 6.00లకు శ్రీ స్వామివారి గ్రామోత్సవం జరుగును.

17న మంగళవారం అమావాస్య రోజున ఉదయం 8.00 శ్రీస్వామివారికి అభిషేకము, శ్రీ అమ్మవారికి కుంకుమార్చన,ఉదయం 9.00 లకు "త్రిశూలవారి" అనంతరంవసంతోత్సవం , గ్రామోత్సవం "పూర్ణాహుతి" దీక్షావిరమణ, ద్వజఅవరోహణ, రాత్రి 7.00 లకు ఆలయ ద్వాదశ ప్రదక్షిణలు జరుగును.

18న బుధవారము ఫాల్గుణశుద్ధ పాడ్యమినాడు ఉదయం గం 8.00లకు వేదపారాయణము, శ్రీస్వామివారికిఅభిషేకము,శ్రీఅమ్మవారికికుంకుమార్చన, రాత్రి 7:00 శ్రీ స్వామివారి శ్రీ పుష్పయాగోత్సవంతోబ్రహ్మోత్సవాలుపరిసమాప్తమవుతాయి.

**అధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలి.**

శివదేవుని దివ్య కల్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేశాం. ఈనెల 15న దివ్య కల్యాణ మహోత్సవాన్ని పన్నుల పండువగా నిర్వహిస్తాం. వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి ,తరించాలని ద్వారకాతిరుమల దేవస్థానం ఈవో యర్రం శెట్టి భద్రాజి కోరారు.

# కేజీబీవీ ఎల్కతుర్తి విద్యార్థినుల కరాటేలో ఘన విజయం

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 10 (జనసముద్రం)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ఎల్కతుర్తి విద్యార్థినులు కరాటే సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ పతకాలు సాధించి పాఠశాలకే గర్వకారణంగా నిలిచారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ కరాటే పోటీల్లోమెడబోయిన కార్తిక (9వ తరగతి) గోల్డ్ మెడల్ సాధించగా,ఈరా వర్షిత (9వ తరగతి) సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.ఈ విజయాలతో కేజీబీవీ ఎల్కతుర్తి విద్యాలయం క్రీడా రంగంలో మరోసారి తన ప్రతిభను చాటింది.ముఖ్యంగా గోల్డ్ మెడల్ విజేత మెడబోయిన కార్తిక రాష్ట్ర స్థాయి సీఎం కప్ కరాటే పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఇది పాఠశాల చరిత్రలో ఒక గొప్ప ఘట్టంగా నిలిచింది.





ఈ సందర్భంగా విద్యార్థినులు తమ విజయంలో భాగస్వాములైన పీఈటీ ఉపాధ్యాయుని కృషిని గుర్తు చేసుకున్నారు. నిరంతర శిక్షణ, క్రమశిక్షణతో కూడిన సాధన, అలాగే తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయి విజయం సాధ్యమైందని తెలిపారు.

పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా మెడబోయిన కార్తిక విజయం సాధించాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు విద్యార్థినులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజయంతో గ్రామీణ ప్రాంత బాలికలు కూడా క్రీడల్లో అత్యున్నత స్థాయికి చేరగలరని మరోసారి రుజువైంది.విజేతలైన విద్యార్థినులకు, వారికి శిక్షణ అందించిన పీఈటీ ఉపాధ్యాయునికి, సహకరించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.రాష్ట్ర స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిద్దాం.




## వీరాపూర్లో పదిలక్షల తో నిర్మిస్తున్న మహిళాసంఘ భవనానికి శంకుస్థాపన

## -వీరాపూర్ గ్రామానికి అదనపు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హామీ





**రాయికల్ జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామం లో పది లక్షల నిధులతో మహిళా సంఘ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా అభ్యుదయనే లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారని అలాగే మహిళా ఉచిత బస్సు ప్రయాణాన్నిమాహ నాయకుడు రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారువీరాపూర్ అలూరు రాజనగర్ గ్రామాలకు అదనపు బస్సు కోసం వినతిపత్రం ఇవ్వగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి అధనపు బస్సు సర్వీసులు వచ్చే ఏర్పాట్లు చేస్తానని అన్నారు గ్రామంలో నీటి లీకేజీ గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా సమస్య పరిష్కరించాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవిని గ్రామ సెక్రెటరీని ఆదేశించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రజలు పాల్గొన్నారు

## రాయికల్ మున్సిపల్ లోమురికి కాలువల సమస్య పై గళం ఎత్తిన జనసేన పార్టీ

## -జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కశీ జనార్దన్

**రాయికల్ జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10**

జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం మున్సిపల్ కౌన్సిలర్ ప్రచారంలో భాగంగా జనసేనపార్టీ తరుపున3. 5.8.11.12 వార్డుల్లోజనసేన పార్టీ అభ్యర్థుల విస్తృత ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో ఉన్న ప్రజల తమ సమస్యలు తెలుసుకోవడం జరిగింది పలు సమస్య ల పై గళం ఎత్తిన జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ బెక్కశీ జనార్దన్ డ్రైనేజి వ్యవస్థపూర్తిగా అద్వాన స్థితిలో ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు కారణమని సమస్యలు తెలుసుకుని సమస్యను పరిష్కరించే వాడే నాయకుడు అలాంటి నాయకున్ని ఎన్నుకొని ప్రజలు మోసపోయారని ప్రతి వార్డులో సమస్యలు అడిగి తెలుసుకునే వాడు నాయకుడు అని ఎద్దేవా చేశారు దీనికి ముఖ్య కారణం మున్సిపల్ పరిధిలో ఉన్న డ్రైనేజి సమస్యలపై మున్సిపల్ అధికారులను ప్రభుత్వ పని తీరును ఎండగడుతూ జనసేన జెండాలతో నిరసన వ్యక్తం చేసారు

ప్రజల తరుపున ప్రజా సమస్యల తరుపున జనసేన పార్టీ అండగా ఉంటుందని మున్సిపల్ లోఉన్న ప్రతి సమస్య కై పరిష్కారం దిశగా జనసేన పార్టీ పని



చేస్తుందని మా పార్టీ గెలిచిన ఓడిన మేము మీకు సేవకులమని ఇప్పటినుండి జనసేన మీ కుటుంబంగా భావించాలని ఆయన అన్నారు

ఈ మున్సిపల్ ఎన్నికల్లోజనసేన పార్టీ తరుపున పోటీ చేస్తున్నా జనసేన పార్టీ అభ్యర్థులను ప్రతి ఒక్క అభ్యర్థిని ఆశీర్వదించి అమూల్య మైన ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ ఎన్నికల ప్రచారం లో జనసేన జగిత్యాల నియోజకవర్గ మండల అధ్యక్షులు కో ఆర్డినేటర్ లు బొల్లి రాము రాయికల్ మండల కోఆర్డినేటర్లు తోకల శ్రీధర్ బత్తిని బాబుగౌడ్ బెక్కశీ ప్రవీణ్ జైపాల్ రెడ్డి నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

## జగిత్యాల ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 10 (రాయికల్ )**

జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జగిత్యాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతియుతంగా సామరస్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండాలని ఆయన పార్టీ నాయకులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఇంట్లో మద్యం నిల్వలు.

## -పట్టించుకోని జగిత్యాల పోలీసులు

**జగిత్యాల జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 10 (రాయికల్ )**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ కాంగ్రెస్ అభ్యర్థి ఇంట్లో మద్యం బాటిళ్లు డంప్ చేస్తుండగా అడ్డుకున్న స్థానికులు అయితే సమాచారం అందించగా అక్కడికి చేరుకుని కేవలం పరిశీలించి వెళ్లిపోయిన పోలీసులు

కనీసం అభ్యర్థి ఇంట్లోకి పోలీసులు వెళ్లకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతోనే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించారన్న విమర్శలు వస్తున్నాయి



94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram